జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 126 విశాఖపట్నం శుక్రవారం 29 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00


## రాష్ట్రంలో వైసిపి విశ్వసనీయతకు మారుపేరుగా నిలవాలి: జగన్



అమరావతి: అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, విశ్వసనీయతకు మారుపేరుగా వైసిపి ఉండాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లతో చర్చించారు. "జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నాం.. ఎక్కడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలి.. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్‌లాంచ్ కార్యక్రమాలు ఉంటాయి.. అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలి.. జనవరి 1వ తేదీ నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3వేలకు పెంపు.. రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నాం.. విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నాం.. జనవరి 1 నుంచి 8వ తేదీ వరకూ పెన్షన్ల పెంపు కార్యక్రమం ఉంటుంది. ఇప్పుడు నెలకు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నాం.. గతంలో పెన్షన్ల సంఖ్య 39 లక్షలు, ఇప్పుడు 66 లక్షలు ఉన్నారు. ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలి. రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం.. జనవరి 23 నుంచి 31 ఆసరా కార్యక్రమం జరుగుతుంది. నాలుగో కార్యక్రమం వైయస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుంది.. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.. అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుంది. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరికీ 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుంది. ఆసరాకోసమే రూ.25,570 కోట్లు ఖర్చు చేశాం.. మూడు విడతలుగా ఇప్పటికే రూ.19,,195 కోట్లు ఇచ్చాం.. చివరి విడతగా 6,394 కోట్లు ఇస్తున్నాం..

## ఏపీపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్..

### వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో రెడీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌పై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో ఎన్నికల వ్యూహాల కు పదును పెడుతోంది. సభలు, సమావే శాలతో ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు ఏపీ కాంగ్రెస్ నేతలు. తాజాగా.. ఢిల్లీలో జరిగిన సమావేశంలోనూ ఏపీ కాంగ్రెస్ నేతలకు కీలకాంశాలపై దిశానిర్దేశం చేశారు ఏఐసీసీ అగ్ర నేతలు. ఇంతకీ.. ఏపీ కాంగ్రెస్ ముందున్న లక్ష్యమేంటి?.. వచ్చే ఎన్నికలను ఎలా ఎదుర్కొనబో తోంది? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లకు తెలంగాణలో కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చింది. ఇప్పుడు ఇదే ఉత్సాహంతో ఏపీలోనూ బలాన్ని పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది కాంగ్రెస్. వచ్చే ఎన్నికల్లో ఉనికి చాటుకోవాలని అడుగులు వేస్తోంది. దాని కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించి ంది కాంగ్రెస్ అధిష్టానం. తాజాగా.. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏపీ కాంగ్రెస్ సమన్వయ భేటీ జరిగింది. ఈ సమావేశంలో.. రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, మాణిక్కం ఠాగూర్, ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, రఘువీ రారెడ్డి, జేడీ శీలంతో పాటు పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి అనుసరించా ల్సిన వ్యూహాలు, పొత్తులు, చేరికలు, పార్టీ బలోపేతం, కాంగ్రెస్ గ్యారెంటీలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఇక.. సంక్రాంతి పండుగ తర్వాత 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు రెడీ అవుతోంది ఏపీ కాంగ్రెస్. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా ఆంధ్రప్రదేశ్‌లో మూడు సభలు నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. ఆ సభలకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకను ఏపీ పీసీసీ చీఫ్ రుద్రరాజు ఆహ్వానించారు. అమరావతి, ఉత్తరాంధ్ర, రాయలసీమను కవర్ చేసేలా సభలకు ప్లాన్ చేస్తున్నారు. దాంతోపాటు.. ఘర్ వాపసీ ద్వారా గతంలో పార్టీ వీడిన సీనియర్లను ఆహ్వానించబోతోంది. కీలక నేతలకు టచ్‌లోకి వెళ్లేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలోనే.. ఏపీలో 15శాతం ఓట్లు లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత జేడీ శీలం. ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం వర్గాలకు చేరువయ్యేందుకు త్వరలోనే ఏపీ వ్యాప్తంగా యాత్ర చేయబోతున్నట్టు ప్రకటించారు.

## తిరుమలలో భక్తులకు సరైన సేవలు అందటంలేదు: పురంధేశ్వరి



అమరావతి: ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్యమతస్తుడని సంచలన ఆరోపణలు చేశారు. అందుకే తిరుమలలో భక్తులకు సరైన సేవలు అందడం లేదన్నారు. టీటీడీ నిధులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారుని ఆరోపించారు. టీటీడీ చైర్మన్ అన్యమతస్తుడు.. పురంధేశ్వరి సంచలన కామెంట్స్ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్యమతస్తుడని సంచలన ఆరోపణలు చేశారు. అందుకే తిరుమలలో భక్తులకు సరైన సేవలు అందడం లేదన్నారు. టీటీడీ నిధులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారుని ఆరోపించారు. టీటీడీ నిర్లక్ష్యంపై బీజేపీ పోరాడుతుందన్నారు. జగన్‌ది స్టిక్కర్ల ప్రభుత్వమని , కేంద్ర నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. అమలాపురంలో బీజేపీ కార్యాలయాన్ని పురంధేశ్వరి ప్రారంభించారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గవర్నర్



విశాఖపట్నం: ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర IEC మొబైల్ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించి, కార్యక్రమ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ప్రారంభించారు, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రముఖ సంక్షేమ కార్యక్రమాల కింద అందించిన ప్రయోజనాలను ప్రదర్శిస్తూ, పని చేస్తామని ప్రమాణం చేయించారు. 2047 నాటికి స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలను పంపిణీ చేసింది మరియు సంతృప్త ప్రాతిపదికన పథకం ప్రయోజనాలను అందించడంలో మెరుగైన పనితీరును సాధించినందుకు అధికారులను సత్కరించింది.

## జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన క్రికెటర్ అంబటి రాయుడు



తాడేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రాయుడికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పిన సీఎం జగన్.. ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

**పాలిటిక్స్.. నా సెకండ్ ఇన్నింగ్స్: రాయుడు**

అనంతరం క్రికెటర్ అంబటి రాయుడు మాట్లాడుతూ.. రాజకీయాల్లో తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించానని తెలిపారు. సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరటం సంతోషంగా ఉందని తెలిపారు. మొదటి నుంచి జగన్ మీద మంచి అభిప్రాయం ఉందని.. ఆయన కులమతాలు, రాజకీయాలతో పనిలేకుండా పారదర్శకంగా పాలన చేస్తున్నారని ప్రశంసించారు. అందుకే ఆయనకు మద్దతుగా గతంలో ట్వీట్లు పెట్టినట్లు పేర్కొన్నారు. తన ప్రాంత ప్రజల సంక్షేమం కోసం పని చేస్తానని అంబటి రాయుడు చెప్పారు. సంక్షేమ పథకాలపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ గతంలో చాలా ఆరోపణలు చేశారని.. ఇప్పుడు వారే అంతకంటే ఎక్కువ ఇస్తామని ఎలా చెప్తారని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు.



## జగ్గంపేటలో ఘనంగా 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ లో జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రాహుల్ గాంధీ జిందాబాద్ పల్లంరాజు జిందాబాద్ అని నినదించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు,%ణతీ% నక్కా సత్యనారాయణ, చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి,కొండా శ్రీను,ఆధం చిన్నయ్య, కాటే జయ, తంగెళ్ల గణేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాజాలో మానవీయ సంక్షోభం

- ఆకలి రక్కసి కోరల్లో 5 లక్షల మంది పాలస్తీనీయులు

**గాజా:** గాజాలో అయిదు లక్షల మంది కంటే ఎక్కువ మంది అంటే జనాభాలో నాలుగింట ఒక వంతు మంది ఆకలితో అలమటిస్తున్నారు. అక్టోబర్ 7 నుంచి గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న బాంబు దాడులు, ముట్టడి అక్కడ మానవతా సంక్షోభాన్ని ఎత్తి చూపుతోంది. పాలస్తీనియన్ల మరణాల సంఖ్య ఇప్పుడు 20,000కి చేరుకుందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నివేదికలోని గణాంకాల ప్రకారం, ఇటీవలి సంవత్సరాలలో ఆఫ్ఘనిస్తాన్, యెమెన్‌లలోని క్షామం కన్నా ఇది తీవ్రమైనది. కరువు ప్రమాదం "ప్రతిరోజూ పెరుగుతోంది" అని నివేదిక హెచ్చరించింది, గాజాలోకి తగినంత సహాయం అందకపోవడంతో ఆకలి రక్కసి కోరలు చాస్తోంది. ఇది మరింత దిగజారే ప్రమాదముందని ఐరాస ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రధాన ఆర్థికవేత్త ఆరిఫ్ హుస్సేన్ హెచ్చరించారు. "గాజాలో ఇంత దారుణమైన మానవీయ సంక్షోభాన్ని ఇదివరకెన్నడూ చూడలేదని ఆయన అన్నారు.

యుద్ధం కారణంగా గూడు చెదిరిన పక్షుల్లా వలస బాట పట్టిన అయా బర్భక్, తాను ప్రతిరోజూ ఆహారం కోసం వస్తానని చెప్పింది.ఇతరుల మాదిరిగానే మమ్మల్ని బతకనివ్వండి. రోజూ చనిపోతున్న మనుషులను చూస్తుంటాం, వాళ్లలాగే చనిపోవాలని అనుకుంటాం. మమ్మల్ని అవమానించారు అని ఆమె అన్నారు.



దక్షిణ గాజా పట్టణంలోని రఫాలోని సూప్ కిచెన్ వద్ద గురువారం వందలాది మంది ప్రజలు కప్పులు కుండలు పట్టుకుని సూప్ కోసం ఎగబడుతున్న దృశ్యం.

వంటగదిని నిర్వహించే ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన మహమూద్ అల్-కిషావి మాట్లాడుతూ, వంట చేయడానికి ఇంధనం లేదని, కాబట్టి వారు కలపను కాల్చడానికి చుట్టుపక్కల వెతకవలసి ఉంటుందని చెప్పారు.పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఉన్నాయి మరియు వారికి తగినంత ఆహారం మా వద్ద లేదు అని కిషావి వాపోయారు.

ఇజ్రాయెల్‌కు మిగిలి ఉన్న కొద్దిమంది మిత్రదేశాలలో ఒకటైన అమెరికా కాల్పుల విరమణపై పట్టుబట్టడంలో విఫలమైందని గాజాలో ఆకలి తీవ్రతపై గురువారం నాటి నివేదిక నొక్కి చెప్పింది. గాజాకు సహాయం అందించేందుకు సంబంధించిన ఐరాస భద్రతా మండలి ఇటీవల ఆమోదించిన తీర్మానం చాలా బలహీనంగా ఉందని వారు నిట్టూర్చారు. అయితే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంతర్జాతీయ మద్దతు ఉన్నా లేకున్నా హమాస్‌ను నాశనం చేసే వరకు తమ దాడిని కొనసాగిస్తామని హూంకరిస్తున్నారు.

## 2024 జూన్ నాటికి మొదటి బెర్త్ నిర్మాణం పూర్తి జరుగుతుంది



మచిలీపట్నం: డిసెంబర్ 28, ప్రజాపాలన మచిలీపట్నం గురువారం బందరు ప్రజల చిరకాల వాంఛ మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం జగన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా మే 22 ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కృష్ణా జిల్లా పోర్ట్ పనులను పరిశీలించిన స్థానిక శాసనసభ సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని). అనంతరం మీడియా తో మాట్లాడుతూ మొదటి విడత 4 బెర్తులు తో ప్రారంభం కానుందని జూన్ 2024 నాటికి ఒక బెర్తు పూర్తిగా నిర్మించి ఓడను తీసుకు వచ్చి పోర్ట్ కార్యక్రమాలు ప్రారంభిస్తాం అని అన్నారు.ఫ్రీఫాబ్రికేటెడ్ పనులు కార్గో 90 యకరలు కేటాయించగా 81 యకరాలు పనులు పూర్తి చేశామని అన్నారు.దక్షిణం బ్రేక్ వాటర్ 2.50 మీటర్లు పూర్తి చేశామని అన్నారు. ఉత్తరం బ్రేక్ వాటర్ పనులు 2000 మీటర్లు లలో 1400 మీటరు పూర్తి అయ్యింది అన్నారు. పోర్ట్ నిర్మాణం మొదలు 30 నెలల లో పూర్తి చేయవలసి ఉండగా జగన్మోహన్ రెడ్డి చిత్త శుద్ధి తో మచిలీపట్నం పోర్టు 24 నెలలలో పూర్తి చెయ్యమని ఆదేశాల జారీ చేశారని పేర్ని నాని తెలిపారు.చిలకలపూడి పెడన మధ్య రైల్వే లైన్లు కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. పోర్ట్ కు విద్యుత్ కోసం సబ్ స్టేషన్ కోసం అన్ని అనుమతులు తీసుకున్నామని అన్నారు. బందరు నుండి పోర్ట్ వరకు మంచి నీటి పైపు లైన్ల కోసం ఎర్పాటు చేస్తున్నామన్నారు. హైవే లైన్ కనక్టివిటీ కోసం దాదాపు ఏడు కిలోమీటర్లు రహదారుల పనులు ప్రారంభించామని తెలిపారు.

## విద్యార్థులకు స్ఫూర్తి మెటీరియల్ అందజేసిన జడ్పీటిసి అమరపుడి కీర్తి సౌజన్య



కంచికచర్ల,డిసెంబర్ 28 (ప్రజాపాలనప్రతినిధి):విద్యార్థులు చదువులలో మంచి ర్యాంకు సాధించి తల్లి దండ్రులు పేరు నిలబెట్టాలని జెడ్ పి టి సి అమర్లపూ డి కీర్తి సౌజన్య కోరారు.వీరులపాడు మండల పరిధి లోని గ్రామాల్లో పదవ తరగతి చదువుతున్న వారికి స్పూర్తి మెటీరియల్స్ ను గురువారం అల్లూరు గ్రా మంలోని హైస్కూల్ లో జెడ్ పి టి సి అమర్లపూడి కీర్తి సౌజన్య అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జె డ్ పి టి సి అమర్లపూడి కీర్తి సౌజన్య మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇప్పటి నుంచే శ్రద్ధగా చదువుకొని మంచి ర్యాంకు లతో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో మెటీరియల్ ను పంపిణీ చే యడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని పేరెం ట్స్ కమిటీ సంఘాలు విద్యార్థిని,విద్యార్థులు మొదల గువారు పాల్గొన్నారు.

## అత్యంత వైభవోపేతంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమే త వేణుగోపాల స్వామి కళ్యాణం



కంచికచర్ల,డిసెంబర్ 28 (ప్రజా పాలన ప్రతినిధి): కం చికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామం లోశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలను స్థానిక గ్రామానికి చెందిన యర మాస శివరామ ప్ర సాద్, శ్రీనివాస రావు,సూరపనేని జీ వన,పెను ముచ్చు రాము దేవాలయానికి బహుక రించారు.గత మూడు రోజులుగా స్వామి వారి ఉత్స వ విగ్రహాలను జల సమాధి హెూమం మరియు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిం చారు.అనంతరం గురువారం స్వామివారి కి దేవేరులకు శాంతి కళ్యాణం పెనుము చ్చు రాము,లక్ష్మి దంపతులు పీటల మీద కూర్చుని స్వామివారి కల్యాణం జరిపించారు. పురో హితులు ముత్తెవి కేశవచార్యు లు, వేదాంతం హరిప్రసాద్, ఇ తర వేద పండితులు శాస్త్రో త్వంగా నిర్వహించారు. అనం తరం శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ అ ర్చకులు భక్తులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఎల్ఐసికి బంపర్ లాభాలు

- ఈక్విటీల్లో రూ.2.3 లక్షల కోట్ల రాబడి
- 2023లో అనేక స్టాక్స్‌లో రెండంకెల రిటర్న్స్




**ముంబయి :** ప్రభుత్వ రంగ దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసి అదిరిపోయే లాభాలను సాధించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్ల పోర్టుపోలియోలో పెట్టిన పెట్టుబడులపై 2023లో ఏకంగా రూ.2.8 లక్షల కోట్లు ఆర్జించింది. ఇటీవల దలాల్ స్ట్రీట్ దూసుకుపోతున్న నేపథ్యంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) లాభాలు కూడా అమాంతం పెరిగాయి. గతేడాది డిసెంబర్ ముగింపు నాటికి ఎల్ఐసి మార్కెట్ హోల్డింగ్ పెట్టుబడులు రూ.9.61 లక్షల కోట్లుగా ఉండగా.. అవి ప్రస్తుతం రూ.11.89 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఏస్ ఈక్విటీ గణాంకాలు వెల్లడించాయి. 260 లిస్టెడ్ కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడులను కలిగి ఉంది. ఎల్ఐసి వాటా, స్టాక్‌ల ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా మార్కెట్ విలువ లెక్కించబడిందని ఏస్ ఈక్విటీ పేర్కొంది.

ఏడాదికేడాదితో పోల్చితే ఈ ఏడాదిలో నిఫ్టీ-50 ఏకంగా 19 శాతం రిటర్న్‌లు ఇచ్చింది. మార్చిలో దాదాపు 52 వారాల కనిష్టానికి పడిపోయినప్పటికీ.. ఆ తర్వాత 28 శాతం ర్యాలీ చేసి బుధవారం 21,655 పాయింట్లకు చేరింది. 2023లో ఇప్పటి వరకు ఎల్ఐసి నిఫ్టీ 50 స్టాక్స్‌లో 40 సూచీలు కూడా 86 శాతం వరకు రెండంకెల లాభాలతో రిటర్న్స్‌ను ఇచ్చాయి. కోల్ ఇండియా, లర్సన్ అండ్ టర్బ్రో, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, ఎన్‌టిపిసి స్టాక్స్ అధిక లాభాలను అందించిన వాటిలో ఉన్నాయి.

**ఎన్‌టిపిసి..**

దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కంపెనీ ఎన్‌టిపిసిలో ఎల్ఐసి పెట్టుబడులను రూ.2,400 కోట్లు పెంచింది. ఈ సూచీ 86 శాతం లాభపడింది. ప్రభుత్వ రంగ సూచీల్లో భారీ ర్యాలీ చేసి.. డిసెంబర్‌లో ఆల్‌టైం గరిష్ట స్థాయికి చేరింది. బొగ్గు ఉత్పత్తి దిగ్గజ సంస్థ కోల్ ఇండియా సూచీ 63 శాతం పెరిగింది. ఇందులో ఎల్ఐసి పెట్టుబడుల విలువ ఒక సంవత్సరంలోనే 58 శాతం పెరిగి రూ.24,087 కోట్లకు చేరుకుంది.

**ఎల్ అండ్ టీ మద్దతు**

ఎల్ఐసి ఖజానా నింపిన స్టాక్స్‌లో లర్సన్ అండ్ టర్బో (ఎల్అండ్‌టి) మూడో స్థానంలో ఉంది. ఈ దిగ్గజ మౌలిక వసతుల కంపెనీ షేర్ 2023లో 67 శాతం పెరిగింది. ఇందులో ఎల్ఐసి హోల్డింగ్ విలువ 46 శాతం పెరిగి రూ.52,786 కోట్లకు చేరింది. ఎల్ఐసి అధిక లాభాలు అందించిన స్టాక్స్‌లో టాటా మోటార్స్ కూడా ఉంది. 2023లో ఈ సూచీ 85 శాతం లాభపడింది. ఈ స్టాక్‌లో ఎల్ఐసి రూ.13,519 కోట్ల పోర్టుపోలియో పెట్టుబడులను కలిగి ఉంది.

**మరో 21 స్టాక్స్‌ల్లో..**

ఎల్ఐసి పెట్టుబడులు కలిగిన మరో 21 స్టాక్స్ 2023లో 328 శాతం రాబడులను ఇచ్చాయి. బిఎస్ఇలో పలు స్టాక్స్ మూడు రెట్లు పెరిగాయి. ఆ సూచీల్లోని ఎల్ఐసి పెట్టుబడులకు భారీగా రిటర్న్లు వచ్చాయి. స్మాల్ క్యాప్ సెగ్మెంట్‌లో సుజ్లాన్ ఎనర్జీ 250 శాతం పెరిగింది. ఇందులోనూ ఎల్ఐసి పెట్టుబడులు మూడు రెట్లు పెరిగి రూ.519 కోట్లకు చేరాయి. రైల్ వికాస్ నిగమ్ సూచీ 160 శాతం పెరగ్గా.. ఇందులో ఎల్ఐసి హోల్డింగ్స్ 2 రెట్లు పెరిగి రూ.2,076 కోట్లకు చేరాయి. 2024లోనూ భారీ లాభాలు కొనసాగవచ్చని అనేక ఫండ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

# 'నకిలీ' ప్రచారాలు

- 'డీప్‌ఫేక్' టెక్నాలజీ మాయాజాలం
- 'ఏఐ'తో లేనిది ఉన్నట్టుగా వీడియోలు, ఆడియోలు తయారు
- ప్రత్యర్థులపై అడ్డదారుల్లో దుష్ప్రచారాలు
- ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే ఎత్తుగడలు
- ఇందుకోసం ఎంత ఖర్చుకైనా వెనకాడని నేతలు
- డిజిటల్, టెక్ సంస్థలకు రూ. లక్షల్లో చెల్లింపులు
- 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారాలపై
- ఆంగ్ల వార్త సంస్థ దర్యాప్తులో బహిర్గతం

**ప్రముఖ సాంకేతిక నిపుణులు, దిగ్గజ టెక్ సంస్థల అధినేతలు చెప్పినట్టుగానే కృత్రిమ మేధ (ఏఐ) ప్రమాదకరంగా మారుతున్నది. 'డీప్‌ఫేక్'తో నకిలీ వీడియోలు, ఆడియోలు తయారు చేస్తున్న తీరు ఈ మధ్యకాలంలో అధికమైంది. అది క్రమంగా రాజకీయ రంగానికీ పాకింది. భారత్‌లో 2024 లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు ముందు డీప్‌ఫేక్ టెక్నాలజీని కృత్రిమంగా ఉపయోగించటం ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయటానికి డిజిటల్ మానిప్యులేటర్లు రహస్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఒక జాతీయ ఆంగ్ల వార్త సంస్థ దర్యాప్తులో ఇది బహిర్గతమైంది.**

**న్యూఢిల్లీ :** ప్రపంచంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్నది. పరిశోధకులు, టెక్ సంస్థల అనేక నూతన ఆవిష్కరణలు మనిషికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అయితే, సదరు టెక్నాలజీ మనిషి పురోగతికి ఉపయోగపడాలి. కానీ, టెక్నాలజీని చెడు దారిలో ఉపయోగిస్తుండటంతో దాని ప్రతికూల ప్రభావం తిరిగి సమాజం పైనే పడుతున్నది. ఏఐతో రూపొందిస్తున్న డీప్‌ఫేక్ కంటెంట్ దీనికి ఉదాహరణ అని టెక్ నిపుణులు తెలుపుతున్నారు. భారత్‌లో వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు డీప్‌ఫేక్ వినియోగం అధికమైందని చెప్తున్నారు.

ఆంగ్ల వార్త సంస్థ దర్యాప్తు ప్రకారం.. నోయిడాలోని ది డిజిటల్ పబ్లిసిటీ వ్యవస్థాపకుడు రోహిత్ పాల్‌తో విచారణ ప్రారంభమైంది. ఆయన 2024 ఎన్నికలకు బరిలో ఉండగలికే అభ్యర్థులను గుర్తించటం, వారి ప్రచారాలను వ్యూహాత్మకంగా ప్లాన్ చేయడం వంటి తన కార్యకలాపాలను వివరించాడు. ప్రత్యర్థులను కించపరిచేలా డీప్‌ఫేక్ వీడియోలను రూపొందించటంపై పాల్ ప్రాథమిక దృష్టి ఉన్నది. "మేము ఆన్‌లైన్ చిత్రాలను మెరుగుపర్చి వాటిని సానుకూల చిత్రాలుగా రూపొందిస్తాం. యానిమేటెడ్ వీడియోలను తయారు చేస్తాం. ఇతర పార్టీల అభ్యర్థుల తప్పులను ప్రదర్శిస్తాం. వారిని మూర్ఖులుగా చూపుతాం" అని ఆయన అన్నారు. ఈ ఏఐ రూపొందించిన వీడియోల గుర్తింపు గురించి అడిగినప్పుడు.. "వ్యక్తులు కంటెంట్‌ను నకిలీ అని గుర్తించడం సవాలుతో కూడుకున్నది. సగటు వ్యక్తి దానిని గుర్తించలేరు. ఇది పూర్తిగా ప్రామాణికమైనదిగా కనిపిస్తుంది" అని తెలిపారు. డీప్‌ఫేక్ మెటీరియల్‌ని రూపొందించడానికి ఎంత సమయం పడుతుందో కూడా పాల్ చెప్పారు. " మొత్తం పనిని ఏఐ నిర్వహిస్తుంది కాబట్టి ఇది ఎక్కువ సమయం తీసుకోదు. మేము కేవలం ఆదేశాలను జారీ చేస్తాం. సాధనాలు వాటికవే మిగిలిన పనిని నిర్వహిస్తాయి" అని అతను స్పష్టం చేశాడు.

ప్రతి అభ్యర్థి నెలకు రూ. 5 లక్షలు చెల్లిస్తాడని పాల్ చెప్పాడు. అభ్యర్థి ప్రత్యర్థుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి ఇంటిమేట్ వీడియోలను రూపొందిస్తామన్నాడు. "మేము మొదట వాటిని సోషల్ మీడియాలో ఉపయోగించుకుంటాం. వ్యూహాత్మకంగా డీప్‌ఫేక్‌లు, కాల్ రికార్డింగ్‌లను ఎప్పుడు విడుదల చేయాలనే దానిపై మేము అభ్యర్థుల నుంచి ఆదేశాలు అందుకుంటాం" అని పాల్ వివరించారు. ఈ అప్‌లోడ్‌ల మూలాల గురించి ఆందోళనలు తలెత్తితే.. మేము భారత్‌లో పని చేస్తున్నప్పుడు యూఎస్‌లో ఉన్నాము అనే అభిప్రాయాన్ని సృష్టించటానికి మా ఐపీ చిరునామాను మారుస్తామని తెలిపాడు.

ఎన్నికల సమయంలో ప్రత్యర్థి అభ్యర్థికి చెందిన వాయిస్ ఏదైనా సృష్టించగలమనీ, ఇది కచ్చితంగా సదరు అభ్యర్థి వాయిస్‌ను పోలి ఉంటుందని చెప్పాడు. ఇలాంటి టెక్నాలజీతో ఎన్నికల ప్రసంగాలను తారుమారు చేస్తున్నారని రోహిత్ వివరించాడు. ఇలాంటివి చాలా సులభమని చెప్పాడు. పొలిటికల్ డీప్‌ఫేక్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉన్నదన్నాడు. " విపక్షాలను మట్టికరిపించాలనే డిమాండ్ రాజకీయ పార్టీల్లో ఉన్నది. మీరు వేరొకరి వాయిస్‌ని ట్యాంపర్ చేస్తే, అది పట్టుకోవచ్చు. పూర్తిగా ఏఐతో రూపొందించిన వీడియోలను నకిలీవని గుర్తించటం అంత సులభం కాదు" అని ఆయన వివరించారు. ఈ డిజిటల్ మాయా విద్యకు సంబంధించి అనేక సంస్థలు పని చేస్తుండటం గమనార్హం.

# నేనే డప్పు



పాదయాత్రలైనా
ఊరేగింపులైనా
నీ చిందులైనా,
విందులైనా కదిలేది!
డప్పు అంటే నేను!
నా డప్పే లేకపోతే
నీ పుట్టుక నీ పెళ్లి కే కాదు
కడకు వల్ల కాటికి నీ పాడె కదలదే
కడదాకా నీకు తోడుండేది నా డప్పే
నా డప్పుతో పెట్టుకోకు
అది ఘనఘణమనే చప్పుడే కాదు
కణ కణ మండే నిప్పురా
జాగ్రత్త బిడ్డ!
అది మండితే పెనుమంటలే
నా డప్పు అంట రానిది కాదు!
దాని జోలికొస్తే
అది శివతాండవ డమరుకమై
మిమ్ములను ఆడిస్తుంది
నా డప్పు అంటరానిది కాదని
మళ్లీ మళ్లీ చెప్తున్నా
డప్పు నా జీవితం నా సర్వస్వం
అందుకే డప్పు అంటే నేను!

నేను డప్పు కొట్టేనా
ఈ ధరణి దద్దరి ల్లేను
నేను డప్పు కొట్టేనా
నాలుగు దిక్కులు పిక్కటిల్లేను
నేను డప్పు కొడితే
ఉరుములై పిడుగులై కురిసేను
అంబురంబున సుక్కలు నేలరాలేను
నేను డప్పు కొడితే
నీ గుండె సవ్వడి దద్దరిలేను
జాగ్రత్త బిడ్డా !
అహెూరు వింటేనే భరించలేవు
నా డప్పు అంటరానిదా?
నేను డప్పు కొడితేనే
జగన్నాథ చక్రం కదిలేది
నేను డప్పు కొడితేనే
అమ్మవారు పూనేది
భవిష్యవాన్ని చెప్పేది
నేను డప్పు కొడితేనే

**డా.. హెచ్. హనుమంత రాయుడు**
**అనంతపురము**

## రాష్ట్రంలో వైసిపి విశ్వసనీయతకు మారుపేరుగా నిలవాలి: జగన్

**(మొదటి పేజీ తరువాయి)**

జనవరి 23 నుంచి 31వ తారీఖు వరకూ కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.. ఈ కార్యక్రమం ద్వారా 78.94 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారు. మహిళల్లో సుస్థర జీవనోపాధి కల్పించాలన్నదే ఆసరా, చేయూత పథకాల ఉద్దేశం అన్నారు. పెన్షన్ కానుక, ఆసరా, చేయూత లబ్ధిదారుల విజయగాధలను వీడియోల రూపంలో పంపాలి.. పంపిన వాటిలో అత్యుత్తమమైన వాటికి ఈ బహుమతులు ఇస్తాం.. ఇవి మరికొందరిలో స్ఫూర్తిని పెంచుతాయి. ఇక, జనవరి 19 విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. రూ.404 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం.. సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా ఈ విగ్రహాన్ని నిర్మిస్తున్నాం. సచివాలయం స్థాయి నుంచి రాష్ట్రస్థాయివరకూ సామాజిక న్యాయ నినాదం వినిపించాలి. ఈ మార్పునకు ప్రతిరూపంగా అంబేద్కర్ విగ్రహం నిలుస్తుంది" అని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ డిసెంబర్ 28 ప్రజా పలన ప్రతిని ధిగత మూడు రోజు లుగా పట ్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదు ట మున్సి పల్ కార్మికులు సమ్మె చేస్తున్నా రు ఈ సమ్మెకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిలిచారు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల ను వెంటనే పరిష్కరించాలంటూ చెవిలో పువ్వులను పెట్టుకుని విన్నూతనంగా దీక్షబూనిన మున్సిపల్ కా ర్మికులు ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ము న్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారురాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దిగి రావాలి మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ప ర్మినెంట్ చేయాలి సమాన పనికి సమాన వేతనం ఇ వ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సానుభూతిపరులు మున్సి పల్ కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యావికాస్ ఇంటర్నేషనల్ అవార్డు



గుడివాడ : ఇటీవల ఇండోనేషియల్ నిర్వహించిన బాలిపెక్ట్ 2023 నేషనల్ అండ్ ఇంటర్నేనషనల్ ఫ్రెండ్‌షిప్ స్టాంపు ఎగ్జిబిషన్‌లో విద్యావికాస్ విద్యార్థులు ప్రదర్శించిన పోస్టల్ అడ్మినిస్ట్రేషన్ స్టాంప్స్ సేకరణకు ఇంటర్నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం విద్యావికాష్ విద్యార్థుల ప్రతిభ అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివారావును అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా న్యాయమూర్తి దేవు నరసింహరావు, పాఠశాల డైరెక్టర్ ముప్పాల సుబ్బారావులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్టాంప్ ఎగ్జిబిషన్‌లో ఇండియాలో 9 అవార్డులు రావడడం జరిగిందన్నారు. అందులో విద్యావికాస్ సిల్వర్ మెడల్ సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 28: జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. వాడుకుని వదిలేయడం జగన్ రెడ్డి నైజం తన సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్షణం అని చెప్పేదొకటి చేసేదొకటి విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి 57 నెలల పరిపాలనా కాలంలో స్పష్టమైందని అన్నారు. తన స్వార్థం కోసం తన అధికారం కోసం తన చెల్లిని, తల్లిని వాడుకుని వదిలేసిన వ్యక్తి అని జైల్లో ఉన్నప్పుడు పార్టీని బతికించిన చెల్లి పాదయాత్ర తల్లి ప్రజల్లో తిరిగి తనకు అధికారం కట్టబెడితే వారిద్దరిని వాడుకుని వదిలేసిన వ్యక్తి అని తల్లికి చెల్లికి తీరని ద్రోహం చేశాడని అన్నారు. అదేవిధంగా అధికారంలో రాకముందు ప్రతి సంవత్సరం జాబ్ విడుదల చేస్తానని మోసం చేశారని, అక్క చెల్లెమ్మలకు మద్యనిషేధం చేస్తానని చెప్పి మద్యం ఏ ప్రభుత్వం వచ్చినా నిషేధించలేని స్థాయిలో మద్యంపై 25 వేల కోట్లు 25 సంవత్సరాలకు తాకట్లు పెట్టాడని అన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించ వలసిన వ్యక్తి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చి రాష్ట్రంలో సంపదంత దోచుకుంటూ తన తాడేపల్లి ప్యాలస్ లో దాచుకుంటున్నాడని ఇసుక, గనులు, మట్టి, మద్యం ద్వారా రాష్ట్రాన్ని దోచేస్తున్నాడని అన్నారు. రైతులను, బీసీలను, అంగన్వాడి వర్కర్లను, ఆశా వర్కర్లను, టీచర్లను, మోసం చేయటమే కాకుండా తను గొప్పగా చెప్పుకునే వాలంటీర్లు ను కూడా మోసం చేశాడని ఇటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని అందుకే రేపు రాబోయే రోజుల్లో ప్రజలందరూ తిరస్కరించి రేపు రాబోయే ఎన్నికల్లో ఒక వెజినరీ నాయకుడు చంద్రబాబును పోరాటయోధుడు పవన్ కళ్యాణ్ ను ఆశీర్వదించి టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, మండపాక అప్పన్న దొర, జ్యోతుల సత్యమూర్తి, మురా సత్తిబాబు, జ్యోతుల వీరభద్రరావు, గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ వారి మూలవిరాట్ పునఃదర్శనం ప్రారంభం



భీమవరం, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :మావుళ్ళమ్మ అమ్మవారికి వార్షికోత్సవంలో భాగంగా రంగుల అలంకరణ, నిర్వహణ పనులను పూర్తిచేసి గురువారం నుండి భక్తులకు మూల విరాట్ పునర్దర్శనాన్ని ప్రారంభించారు..ఉదయం 11 గంటలకు కలాన్యాసం, గోవు దర్శనం అనంతరం పునర్దర్శనం ప్రారంభం కాగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ పివిఎల్ నరసింహరాజులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## వివాదాల వల్ల వైకాపా వదిలిపెట్టడం సరైనది కాదు.గుల్లా ఏడుకొండలు



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 28: వివాదాల వల్ల వైకాపా వదిలి పెడుతున్నానని సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు అనడం సరైనది కాదని మాజీ జడ్పిటిసి,ఎస్సీ, ఎస్టీ సెల్ జోనల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు అన్నారు. స్థానిక ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో వైకాపా మండల కన్వీనర్ పాటి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుల్లా ఏడుకొండలు మాట్లాడుతూ 2019 లో శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తి నుంచి కృషి చేశారు. పార్టీలో లేని నాయకుడు గాజింగం సత్తిబాబు ఎన్నికల అనంతరం గ వైకాపా లో చేరడంతో గాజంగం సత్తిబాబు కు స్థానిక ఎమ్మెల్యే చంటిబాబు సొసైటీ చైర్మన్ పదవిని అప్పగించడం జరిగిందన్నారు. అటువంటి గాజింగం సత్తిబాబు వైకాపా విభేదాలు ఎక్కువయ్యాని గోకవరంలో జగన్ ఇళ్ళ స్థలాలు ఇవ్వడంలో జాప్యం జరిగిందని,అందుకనే పార్టీని విడిచిపెడుతున్నానని అనడం సమంజసం కాదన్నారు. గోకవరంలో జగనన్న ఇల్లాస్థలాలు ఇవ్వడానికి వైకాపా నాయకులు అందరూ ఒకే మాట మీద ఉండగా సత్తిబాబు తనకు కృష్ణుని పాలెం స్థలాలు ను జగనన్న కాలనీకి ఎమ్మెల్యే చేత సిఫార్సు చేయించి ఇవ్వడానికి ప్రయత్నం చేశారన్నారు. దానిని గోకవరంలో వైకాపాలో నాయకులు అందరూ అడ్డగించడంతో పార్టీలో విభేదాలు ఎక్కువ ఉన్నాయని, జగనన్న ఇళ్ల స్థలాలు ఇప్పుడు వరకు ఇవ్వలేదని తప్పుడు ఆరోపణ చేస్తూ పార్టీ నుంచి వైదొలడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు వేరే పార్టీలో ఉండి ఎన్నికలు అయిన తర్వాత తమ సొంత పనులు చేయించుకోవడానికి అధికార పార్టీలోకి వచ్చిన గాజింగం సత్తిబాబు లాంటి వ్యక్తులు వైకాపా నీ వదిలి వెళ్లిన తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం జగ్గంపేట ఎమ్మెల్యే టికెట్ ఎవ్వరికి కేటాయిస్తే గోకవరం మండల వైకాపా నాయకత్వం అంతా విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, నరాల శెట్టి నరసయ్య,ఆలీషా,ఇజ్జిన కిరణ్,తోలేటి రమ్య శ్రీ ప్రసాద్,దంగేటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కంచికచర్ల,డిసెంబర్28ప్రజాపాలనప్రతినిధిజాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టణ,మరియు జిల్లా కాంగ్రె స్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మందా వజ్రయ్య మాట్లాడుతూ.కాంగ్రె స్ పార్టీ



దేశం కోసం పుట్టిన పార్టీ అ ని, కాంగ్రెస్ పార్టీకి 139 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. స్వా తంత్రం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకు ముందే దేశం కోసం ఎంతో శ్రమించింద న్నారు.స ర్వ మత సామరస్యం, శాంతి సమరస్యాలతో దేశానికి ది శా నిర్దేశం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడా రు.శాంతి యుత పోరాటంతో ఏదైనా సాధించవచ్చు నని ప్రపంచానికి చాటి చెప్పిన పార్టీ కాంగ్రెస్ అని అ న్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దే శంలో ఉన్న పరిస్థితుల్ని అర్థం చేసుకొ ని సరైన దిశగా అభివృద్ధి ఫలా లను పంచిందన్నారు. అలీన విధానం , హరిత విప్లవం, పారి శ్రామిక విప్లవం, ఫుడ్ సెక్యూ రి టి, ఉపాధి హామీ, సాంకేతిక అభివృద్ధి అంత కాంగ్రెస్ తోనే సాధ్యం అయ్యిందని. దేశంలో ప్రాజెక్టులు నిర్మిం చి బీడు పొలా లలో బంగారం పండించినగొప్ప పార్టీ కాంగ్రెస్ అన్నారు.130 కోట్ల ప్రజలకు అన్ని రకాలుగా భద్రత కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్ర పంచంలో శాస్త్ర సాంకేతిక రంగంలో నేడు భారత దేశం లోని పౌరులు మం చి పొజిషన్ ఉన్నారని అందు కు కాంగ్రెస్ పాలన కారణమని పేర్కొన్నారు. భారతదేశం యువశక్తి తో ఉందని, దేశంలో మళ్ళీ పూర్వ వైభవం రావాలం టే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కి రావాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్ట ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందా వజ్రయ్య, ఎన్ టి ఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లు వేల్పుల శివ కృష్ణ, కూచిపూడి మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు గండ్రలా రత్నకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదుల పూర్ణచం ద్రరావు షేక్ నాగులు మీరా షేక్ మోహిదీన్, గోగినేని వెంకటేశ్వర రావు త దితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు.



భీమవరం, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తని భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను చెల్లిస్తూ వారి భవిష్యత్తును బంగారు బాటగా తీర్చి దిద్దుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరంలో గురువారం ఆయన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకంలో పూర్తి ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులను విడుదల చేయడానికి శుక్రవారం భీమవరం వస్తున్నారని అన్నారు. ఉదయం 10 గంటలకు ఆయన స్థానిక లూథరన్ గ్రౌండులో ఏర్పాటుచేసిన హెలి పాడ్ కు చేరుకుంటారని, అక్కడి నుండి రోడ్ షో చేస్తూ బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకుంటారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు విద్యార్థులు ప్రజలు ఆయన ఎదురుచూస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను ముఖ్యమంత్రి అమలు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థుల ఉన్నతి కోసం ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అయితే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే కాలేజీలకు చంద్రబాబు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను చెల్లించి పూర్తి ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవడం వల్ల వారి కుటుంబాలతో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధి బాటలో ఉంటుందని అన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాకు భీమవరంను కేంద్రంగా ఏర్పాటుచేసి పాలనలో సరికొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. రాష్ట్రంలోనే కనివిని ఎరుగని విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటనను భారీ స్థాయిలో విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, పార్టీ నాయకులు ఉన్నారు.

## పెన్నాడలో జనంలోకి జనసేన కార్యక్రమం.



డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురు వారం ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకోడేరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాధం నానాజీ, పెన్నాడ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెన్నాడ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసును ప్రజలకు పరిచయం చేసి పార్టీ మేనిపెస్టో బ్రోచరును ప్రజలకు అందజేశారు. రానున్న ఎన్నికలలో ప్రజలు జనసేన పార్టీకి అండగా నిలిచి ఘన విజయం చేకూర్చాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు ఎరుబండి రామాంజనేయులు, నాలుగు మండలాల కమిటీ సభ్యులు, ఆకివీడు పట్టణ కమిటీ సభ్యులు, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే మొం డితోక జగన్ మోహన్ రావు



విజయవాడ డిసెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి నగ రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం రాష్ట్రవ్యా ప్తంగా జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుతో కలిసి నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మరియు పలువురు ఎమ్మెల్యేలు పా ల్గొన్నారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జ గన్ మోహన్ రెడ్డి పెన్షన్లు పెంపు, ఆసరా, చేయూత ప థకాలపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. అంబే ద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జనవరి నెలలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమా లు చేస్తున్నామని, ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. ఎన్నికల్లో ఇచ్చి న హామీని పూర్తిగా నెరవేరుస్తున్నాం. విశ్వసనీయత కు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నా మని సీఎం చెప్పారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో మార్పును తీసుకురాగలిగాం. ఈ మార్పును ఎలా తీసుకు రాగలిగామన్నది ప్రతి గడపకూ తెలి య జేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ ఎమ్మెల్యే మ ల్లాది విష్ణు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దే వినేని అవినాష్ విజయవాడ, మేయర్ రాయన భా గ్యలక్ష్మి మరియు జిల్లా ఉ న్నత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 29, డిసెంబరు 2023**

# అతి కష్టమే అసాధ్యం మాత్రం కాదు!

అయోధ్య రామమందిరం ప్రతిష్ఠ సమీపిస్తోంది. మరోపక్క దేశంలో సాధారణ ఎన్నికల కోలాహలం మొదలయింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దేశం తూర్పుపడమరల మధ్య న్యాయయాత్ర ప్రకటించారు. భారతీయ జనతాపార్టీ తన స్థూల వ్యూహాన్ని, సూక్ష్మస్థాయి యంత్రాంగాన్ని దేశవ్యాప్తంగా రంగంలోకి దింపుతోంది. తెలంగాణలో నిన్నటి పోలింగ్ ఇంక్ ఆరిపోకముందే రేపటి ఎన్నికల సందడి ఆరంభమయింది. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రప్రభుత్వ వ్యతిరేకత అతి వేగంగా సమీకృతమవుతోంది. అయోధ్య వివాదం మీద తుది తీర్పు ప్రస్తుత లోక్‌సభ హయాం ప్రారంభంలో జరిగింది. 2019 ఎన్నికలు జరిగిన ఆరుమాసాల్లోనే 370 ఆర్టికల్ రద్దు నిర్ణయం, అయోధ్య చివరి తీర్పు ప్రకటన రెండూ జరిగాయి. 2024 ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ రెండింటి 'ఫలితాలు' చేతికి వచ్చాయి. ఒకటి, కశ్మీర్‌పై నిర్ణయాలకు అత్యున్నత న్యాయస్థానం ఆమోదముద్ర, రెండు, న్యాయవివాదం ముగిసిన దరిమిలా రామాలయ నిర్మాణంపూర్తయి 2024 జనవరి 22న ప్రారంభం కావడం. వీటితో, భారతీయ జనతాపార్టీ రెండు ముఖ్యమైన రాజకీయ లక్ష్యాలు నెరవేరినట్టు అయింది. ఉమ్మడి పౌరస్మృతి ఇంకా జరగవలసిన పని. అందుకు కావలసిన సన్నాహక వాతావరణం అయితే ఏర్పడింది. బహుశా, వచ్చే పదవీకాలం కోసం దాన్ని పక్కనపెట్టి ఉంటారు. భారతీయ జనతాపార్టీ మూడో నాలుగో ముఖ్యమైన లక్ష్యాలను చెబుతూ ఉండవచ్చును కానీ, అది చేయదలచుకున్న పనుల జాబితా పెద్దది. దేశాన్ని సమూలంగా మార్చేయడం ఆ పార్టీ సంకల్పం. సామాజిక, నైతిక విలువలను, విశ్వాసాలను, భావాలను, చరిత్ర గురించిన అవగాహనలను, అన్నిటినీ తన దారిలోకి తెచ్చుకోవడం ఆ పార్టీ కార్యక్రమం. అన్ని రంగాలలో కఠినమైన, కర్కశమైన వైఖరులను సాధారణం చేసి, తాను విశ్వసించే విలువలను, సిద్ధాంతాలను అమలులోకి తేవాలన్నది ఆ పార్టీ ఆశయం. తగిన జనాదరణ పొంది, జనమే ఇష్టపడుతూ ఉంటే, ఆ పార్టీకి అడ్డేమిటి? ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో మూడింటిని గెలుచుకున్నందున బీజేపీలో కలిగిన ఉత్సాహం సామాన్యమైనది కాదు. సుదీర్ఘకాలంగా పాలిస్తున్న మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి గెలవగలగడం ఒకటి అయితే, కాంగ్రెస్ చేతి నుంచి రెండు రాష్ట్రాలను స్వాధీనం చేసుకోవడం మరొక విశేషం. తనతో కాంగ్రెస్ పార్టీ ముఖాముఖి ప్రత్యర్థిగా ఉన్న మూడు రాష్ట్రాలలో బీజేపీ విజయం, సాధారణ ఎన్నికలలో తన పరిస్థితి నల్లేరు నడక అన్న అభిప్రాయం కలిగించింది. అయినా, తన గట్టి ప్రయత్నాలు కొనసాగించవలసిందేనని ఆ పార్టీ అనుకుంటున్నది. విజయాన్ని ఖాయపరచుకోవడానికే కాదు, 400 స్థానాలను గెలుచుకోవడానికి ప్రయత్నించాలన్నది ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, 2024 ఫలితాలు కూడా ముందే వెల్లడైన ఫీలింగ్ కలిగించాయి, కానీ, ప్రతిపక్ష కూటమిలో పూర్తి నిరాశ కానీ, అధికారపక్షంలో పూర్తి ధీమా కానీ కనిపించడం లేదు. మొన్నటి ఫలితాలు వచ్చిన వెంటనే కాంగ్రెస్ శిబిరం నుంచి, 2003 ఎన్నికలప్రస్తావన వినిపించింది. విశ్లేషకులు యోగేంద్ర యాదవ్ కూడా ఆ ఎన్నికలతో పోలిక తెచ్చారు. ఆ నాటి ఎన్నికలలో బీజేపీ (ఎన్డీయే) గెలిచినప్పటికీ, ఆరునెలల్లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఓడిపోయి కాంగ్రెస్ (యూపీఏ) అధికారంలోకి వచ్చింది. నిరాశపడకుండా, ఆ పోలిక బాగానే ఉంది కానీ, చరిత్ర ఎప్పుడూ ఒకేరకంగా తిరిగి రాదు కదా? తెలంగాణతో కూడా కలుపుకొని ఇటీవలి నాలుగు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు బీజేపీ కంటె ఎక్కువ అనేది మరో లెక్క. తెలంగాణలో బీజేపీ ప్రధాన పక్షంగా రంగంలో లేదు. దాన్నెలా లెక్కిస్తారు? హిందీరాష్ట్రాలలో సీట్ల సంఖ్యలో చాలా అంతరం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ఓట్ల శాతం దగ్గరగానే ఉన్నదని, రాజస్థాన్‌లో అయితే దాదాపుగా ఓట్లను నిలుపుకున్నదని మరో వ్యాఖ్యానం. ఇవన్నీ ఆకాంక్షలకు అనుగుణమైన వ్యాఖ్యానాలు. తెలంగాణలో విజేత కాంగ్రెస్‌కు, ఓడిపోయిన బీఆర్‌ఎస్‌కు మధ్య ఓట్ల తేడా 2 శాతం కూడా లేదు. మొన్నటి కర్ణాటక ఎన్నికలలో ఓడిపోయిన బీజేపీకి ఓట్ల శాతం చెక్కుచెదరలేదు. గణాంక ఆధిక్యాలు అధికారాన్ని ఇవ్వవుకదా? కాకపోతే, ఒక విషయాన్ని సానుకూల అంశంగా చెప్పుకోవచ్చు. అతికష్టమైన ఎదురీతలో కాంగ్రెస్ పార్టీ నిలబడగలుగుతున్నది. అతి ప్రభావశాలిగా, బలశాలిగా మారిన బీజేపీకి ప్రతిస్పర్థిగా రూపొందడానికి ప్రయత్నిస్తున్నది. ఇప్పటిలో దేశస్థాయిలో బీజేపీకి ఏకైక ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ రూపుదిద్దుకోజాలదు కానీ, ఆ పని ప్రతిపక్ష 'ఇండియా' కూటమి చేయగలదు. అయితే, ఆ కూటమికి ఇరుసుగా నిలబడి నడిపించే నాయకస్థానంలో ఒక జాతీయపార్టీ ఉండాలి, ఆ అవసరాన్ని కాంగ్రెస్ నెరవేర్చగలదు. వచ్చే సాధారణ ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాల నుంచి తాను సొంతంగా కనీసం 45 స్థానాలు గెలవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్నదట. దేశం మొత్తం మీద ఆ పార్టీ 120 సంఖ్య చేరితే గొప్పే. తక్కిన బలాన్ని కూటమిలోని పార్టీలే సమకూర్చాలి. చింత చచ్చినా పులుపు మిగిలినట్టు, అరవై స్థానాలపార్టీగా మారినప్పటికీ, జాతీయపార్టీ అన్న ఆభిజాత్యం కాంగ్రెస్‌లో తగ్గలేదు. కూటమిలో తనదే పై చేయి కావాలన్న పంతమూ తగ్గలేదు. మూడు హిందీరాష్ట్రాలలో ఒంటరిగా పోటీ చేయడం పొత్తులేవీ సాధ్యపడక కాదు, తన సత్తా నిరూపించుకుని, కూటమిలో పెద్దన్న కావాలన్న ఆశతోటే. ఈ అవలక్షణాన్ని వదులుకోవాలి. బీజేపీని ఓడించడానికి లేదా కనీసం బలహీనపరచడానికి ఏయే సర్దుబాట్లు చేసుకోవాలో వాటన్నిటికీ కాంగ్రెస్ సిద్ధపడాలి. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీ, ఈ నాలుగు పార్టీలతో, కాంగ్రెస్ తన సమస్యలను పరిష్కరించుకోవాలి. పరిస్థితి పూర్తిగా చేయిదాటిపోలేదు, ఆఖరి ఓవర్లలో అన్నీ సిక్సర్లే కొట్టేసి, ఎన్నికల్లో గెలవగలం అని ఆశపడడంలో తప్పులేదు. సాంకేతికంగా అటువంటి గెలుపు సాధ్యం కూడా. ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి 2024లో విజయావకాశాలు పూర్తిగా లేకుండా పోలేదు. కూటమికి ఒక నాయకుడు లేదా నాయకురాలు ఉండవలసిన అవసరమేమీ లేదని శరద్ పవార్ అన్నదాంట్లో వాస్తవం ఉన్నది. ఏ ఒక్కరినో కూటమికి నేతగా, నరేంద్రమోదీకి ప్రత్యర్థిగా నిలబెడితే, అది తారతమ్య చర్చకు దారితీస్తుంది. నాయకత్వం సమష్టిగా నిలిచి పోరాడవచ్చు. తెలంగాణలో కేసీఆర్ ప్రతిష్ఠ పెద్దది. అయినా, ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎవరినీ చెప్పకుండానే రాష్ట్ర కాంగ్రెస్ ఉమ్మడిగా పోరాడింది. మూడు హిందీ రాష్ట్రాలలో ముఖ్యమంత్రి అభ్యర్థిని బీజేపీ ప్రకటించలేదు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# మతోన్మాద ఫాసిజం పై పౌరసమాజం సంఘటితం కావాలి

అన్ని సామాజిక మరియు రాజకీయ శక్తులు, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో, బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆరెస్సెస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు చర్యలు తీసుకోవాలి. ఫాసిజం మరియు నియంతృత్వం మధ్య గుణాత్మక వ్యత్యాసం మసకబారుతోంది. ఫాసిజం కూడా నియంతృత్వమే, కానీ ప్రతి నియంతృత్వం ఫాసిజం కాదు. ఫాసిజం సమాజంలో ఒకటి లేదా కొన్ని విభాగాలను (మైనారిటీ వర్గాలు) 'ఇతరులు'గా ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీలను 'మెజారిటీ ప్రజలకు' శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది దేశ అభివృద్ధికి అవరోధాలుగా మరియు దేశ భద్రతకు ముప్పుగా చూపుతుంది.' ఫాసిస్ట్ శక్తులు మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ ప్రజానీకాన్ని సమీకరించి జాతి ప్రక్షాళన వరకు కూడా వెళ్తాయి. జర్మనీలో, తొంభై లక్షల మంది యూదులలో, ఫాసిజం అరవై లక్షల మంది ప్రాణాలను బలిగొంది. నిజానికి, మైనారిటీ మరియు మెజారిటీ ఆలోచనల సూత్రీకరణలోనే కుట్ర ఉంది. భారతదేశంలో, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాత్రమే మైనారిటీలను 'ఇత రులు'గా చిత్రీకరిస్తుంది, వారిని 'అభివృ ద్ధికి అడ్డంకులు', 'దేశ భద్రతకు బెదిరింపులు' 'శత్రువులు'బీ వారికి వ్యతిరేకంగానే ఆరెస్సెస్ గత వందేళ్లుగా తన సిద్ధాంతాన్ని మరియు సంస్థను నిర్మించుకుంది. అటువంటి సిద్ధాంతాన్ని రూపొందించి, దానికి తగిన నిర్మాణాన్ని సిద్ధం చేసిన ఆర్‌ఎస్‌ఎస్‌ను మాత్రమే ఫాసిస్ట్ సంస్థగా పిలుస్తాము. కాంగ్రెస్ తీరు వేరు. ఇందిరా గాంధీ హత్యకు గురైనప్పుడు, పెద్ద ఎత్తున సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగాయి, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అనుమతించి ప్రోత్సహించింది, సిక్కు వ్యతిరేకత కాంగ్రెస్ సిద్ధాంతంలో భాగమని మనం చెప్పలేము. అవిభక్త ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఒకసారి ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, చెన్నారెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి మత కలహాలు సృష్టించిన అనుభవం మనకు ఉంది. ఆ మత కలహాల సంఘటనలు-అవకాశవాదంగా మతపంౕమైనవి శోచనీయమైనవి, అవి కూడా తక్షణ రాజకీయ అవసరాల కోసం సృష్టించబడ్డాయి కానీ దైవపరిపాలనా రాజ్య స్థాపన కోసం కాదు. ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి వంటి ఆధిపత్య భావజాలాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ విశ్వసించలేదు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ వర్గాలను ప్రేరేపించలేదు. రాజ్యహింస సర్వసాధారణమైపోయింది, బీజేపీ పాలనలో ఉన్నా, ఇతర పార్టీల పాలనలో ఉన్నా అన్ని ప్రభుత్వాలు ప్రజల, రాజకీయ ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి. అయితే, బీజేపీ తప్ప మరే పార్టీ కూడా ఒక మతానికి చెందిన వారిని మరో మతానికి చెందిన వారిపై రెచ్చగొట్టడం లేదుబీ బిజెపి తప్ప మరెవ్వరూ సమాజంలోని ఒక వర్గాన్ని 'ఇతరులు' 'బయటి వ్యక్తులు'గా ప్రదర్శించరు. ప్రముఖ మార్క్సిస్ట్ రచయిత డేవిడ్ హార్వే మాటలలో , "పెట్టుబడిదారీ వ్యవస్థలో, ప్రజలు శ్రమ లేకుండా తమ హక్కులను పొందలేరుబీ ప్రజలు తమ స్వంత పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలి రక్షించుకోవాలి". నేడు, అన్ని రాజకీయ నిర్మాణాలు నియంతృత్వ పాలనను పాటిస్తున్నాయి. ప్రజలు కొంతకాలంగా నియంతృత్వ పాలనతో జీవిస్తున్నారు. కానీ ఇప్పుడు మన ముందు జడలు విప్పిన ఫాసిజం, గుణాత్మకంగా భిన్నమైన పాలన, దాని బీజాలు వంద సంవత్సరాల క్రితం నాటబడ్డాయి. ఆర్ఎస్ఎస్ (సంఘ్ పరివార్) నాయకత్వంలో ఫాసిజం దాని రెండు కోణాలైన కమ్యూనలిజం మను ధర్మాన్ని దూకుడుగా ప్రదర్శిస్తోంది. ఆధిపత్య మతోన్మాదంపై నియంతృత్వం నిర్మించబడినప్పుడు, అది ఫాసిజం రూపాన్ని తీసుకుంటుంది. కార్పొరేట్ క్యాపిటల్ లూటీ ఎజెండాను ముందుకు నెట్టడం ద్వారా మాత్రమే సంఘ్ పరివార్ శక్తులు తమ 'హిందూ రాష్ట్ర' ఎజెండాకు మద్దతు పొందగలవు. అందుకే, తమ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు, కార్పొరేట్ల సాధారణ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారు, మరీ ముఖ్యంగా ఎంపిక చేసిన కొన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వారు ఎంచుకున్న కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం చూపుతున్న పక్షపాతం అన్ని పరిమితులను అధిగమించింది. సంఘ్ పరివార్ మతోన్మాద కార్యకలాపాలు కార్పొరేట్ దోపిడిని పెంచి పోషిస్తూ వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయన్నది నిజం. అయితే, అంతకు మించి ఇలాంటి కార్యకలాపాలు దేశాన్ని 'హిందూ రాష్ట్రం' (ఒక మతతత్వ రాజ్యం) వైపు నడిపిస్తున్నాయి. కొందరు సంఘ్ పరివార్ చర్యలను "అసలు సమస్యల నుండి పరధ్యానం"గా మాత్రమే కొట్టిపారేశారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. ఆరెస్సెస్ ఈ అహేతుక, ఉన్మాద, భావజాలం ఆధారంగా శిక్షణ పొందిన మరియు వ్యవస్థీకృత ప్రైవేట్ సైన్యాన్ని కలిగి ఉంది. కాబట్టి, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మతోన్మాద కార్యకలాపాలు వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి సహాయపడతాయి, అయితే వారు 'హిందూ రాష్ట్ర' యొక్క అంతిమ లక్ష్యంగా బాటలు వేయడానికి నిర్దేశించబడ్డారని అర్థం చేసుకోవాలి. ప్రస్తుత పరిస్థితిలో మంచి విషయమేమిటంటే, భారతీయ ప్రజలు ఇంకా మతోన్మాదులుగా మారలేదు. బీజేపీ దుష్పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అందుకే చాలా రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయింది. బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో బీజేపీ వరుసగా ఓడిపోయింది. మీడియా పాత్ర నిష్పక్షపాతంగా ఉంటే వారు మరిన్ని పరాజయాలను ఎదుర్కొనేవారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో, బిజెపి మరియు దాని మిత్రపక్షాలు అధికారంలోకి రాకుండా నిరోధించడానికి వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక మరియు ప్రతిపక్ష శక్తులు విశ్వప్రయత్నాలు చేయాలి. దేశంలో పౌరసమాజం పెద్ద ఎత్తున పనిచేయాలి. ఎన్నికల గడువు సమీపిస్తున్నది, అవకాశవాద పార్టీలను, మతతత్వ పార్టీలను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడంలో మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూలస్థంభాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ మతోన్మాద ప్రమాదం ఏమాత్రం తగ్గలేదు. కోల్పోయిన అధికారాన్ని సంపాదించేందుకు ఎలాంటి ముసుగులు లేకుండా నేరుగా హిందూత్వ కార్డును ముందుకు తీసుకు వచ్చేందుకు పూనుకుంటున్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మతోన్మాదాన్ని పెంచే వారి వైఖరి కొనసాగుతూనే ఉన్నది. మతోన్మాదం అది మెజారిటీ తరహా అయినా మైనారిటీ తరహా అయినా ప్రమాదకరమే. అన్ని రకాల మతోన్మా దాన్ని నిశితంగా వ్యతిరేకించాలి, ప్రతిఘటించాలి. బీజేపీ ప్రభుత్వ విధానాలు, సంఘ పరివార్ కార్యక్రమాలు లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాలు పునాదులను ధ్వంసం చేస్తున్నాయి. సంఘపరివార్ శక్తుల విభజనవాద, ఫాసిస్తుతరహా చర్యలు శ్రామిక ప్రజాల వర్గ ఐక్యతను, దేశసమగ్రతను దెబ్బ తీస్తున్నది. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, సైన్యం మరియు పోలీసు వ్యవస్థ మొత్తం సంఘ్ పరివార్ శక్తులతో నిండిపోతుంది. అప్పుడు పార్లమెంటు రద్దు చేయబడవచ్చు లేదా పూర్తిగా పనికిరానిదిగా మారవచ్చు. ఎన్నికలలో ఫాసిజాన్ని ఓడించడం ఎంత ముఖ్యమో, సాంస్కృతిక రంగంలో సంఘ్ పరివార్ కమ్యూనలిజం మరియు మనువాది సంస్కృతి (అగ్రవర్ణ, బ్రాహ్మణ సంస్కృతి) మూలాలను బహిర్గతం చేయడం కూడా అంతే ముఖ్యం. ఆర్థిక రంగంలో పోరాటాలను కూడా కొనసాగించాలి ఉధృతం చేయాలి. సంఘ్ పరివార్ యొక్క ప్రతి కదలిక మతతత్వం మరియు మను ధర్మం ఆధారంగా 'హిందూ రాష్ట్ర' స్థాపన లక్ష్యంగా ఉంది. 'హిందూ రాజ్యం' కేవలం ఎన్నికల జిమ్మిక్కు లేదా ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించే మార్గం కాదు. అదే వారి లక్ష్యం. అటువంటి లక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాకపోవచ్చుబీ అది సాధించినా, జర్మనీలో చేసినట్లుగా అది రద్దు చేయబడుతుంది. కానీ ఫాసిజం అభివృద్ధిని ఇప్పుడు ఆపకపోతే, మనం మునుపెన్నడూ లేని విధంగా రక్తపాతాన్ని చూస్తాము మరియు ఇది కనీసం రెండు లేదా మూడు దశాబ్దాల వరకు ఆగదు. ఫాసిజం సమాజాన్ని అంధకారంలోకి నెట్టగలదు. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడంలో మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూలస్థంభాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ మతోన్మాద ప్రమాదం ఏమాత్రం తగ్గలేదు. కోల్పోయిన అధికారాన్ని సంపాదించేందుకు ఎలాంటి ముసుగులు లేకుండా నేరుగా హిందూత్వ కార్డును ముందుకు తీసుకు వచ్చేందుకు పూనుకుంటున్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మతోన్మాదాన్ని పెంచే వారి వైఖరి కొనసాగుతూనే ఉన్నది. మతోన్మాదం అది మెజారిటీ తరహా అయినా మైనారిటీ తరహా అయినా ప్రమాదకరమే. అన్ని రకాల మతోన్మాదాన్ని నిశితంగా వ్యతిరేకించాలి, ప్రతిఘటించాలి. బీజేపీ ప్రభుత్వ విధానాలు, సంఘ పరివార్ కార్యక్రమాలు లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాలు పునాదులను ధ్వంసం చేస్తున్నాయి. సంఘపరివార్ శక్తుల విభజనవాద, ఫాసిస్తుతరహా చర్యలు శ్రామిక ప్రజాల వర్గ ఐక్యతను, దేశసమగ్రతను దెబ్బ తీస్తున్నది.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# కేరళ గవర్నర్ దిక్కుమాలిన చర్యలు




ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లోని గవర్నర్లు కేంద్రంలోని పాలక పార్టీ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లే సాధనాలుగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివద్ధి కార్యకలాపాలు నెరవేరకుండా ఇబ్బందులు పెట్టడవే పనిగా పెట్టుకున్నారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పాత్ర తీవ్ర విఘాతం కలిగించేదిగాను, అసహ్యకరంగాను ఉంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఎని మిది బిలుల ను ఆయన ఆమోదం తెలపడం కానీ, బిల్లులను పున్ణ పరిశీలన కోసం అసెంబ్లీకి తిరిగి పంపడం కానీ చేయకుండా అలానే తొక్కిపట్టి ఉంచుతున్నారు. వీటిలో రెండు బిల్లులను రెండేళ్లుగా ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అసెంబ్లీ ఆమోదించిన బిలులను తొక్కిపట్టుకు కూర్చొన్న పంజాబ్ గవర్నర్ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు స్పందిస్తూ, గవర్నర్‌కు అలాంటి హక్కు లేదని స్పష్టం చేసింది. ఇదే అంశంపై కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, దీనిపై ఒక నివేదిక ఇవ్వాలని రాజ్‌భవన్ కార్యదర్శిని ఆదేశించింది. ఇంతలో గవర్నరు ఒక బిల్లుకు ఆమోదం తెలిపి, మిగతా ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 ప్రకారం, కొన్ని బిల్లులను మాత్రమే రాష్ట్రపతికి పంపవచ్చు కాబట్టి ఇది ఒక మోసపూరిత చర్య. ఈ బిల్లులను రాష్ట్రపతికి పంపడం ద్వారా, వాటిని శాశ్వతంగా పాతర వేయడానికి వీలు కల్పించడమే. రాష్ట్రపతికి నివేదించిన బిల్లులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందో తెలీదు. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో నిర్దిష్ట కాలపరిమితి ఏదీ లేనందున వాటిని నిరవధికంగా నిలిపివే యబడతాయి. ఇటువంటి చర్యల ద్వారా అసెంబ్లీ శాసన నిర్మాణ అధికారాలను అడ్డుకోవడంతో పాటు, ఖాన్ ఇప్పుడు ఆరెస్సెస్-బిజెపి సిబ్బందితో విశ్వవిద్యాలయ నిర్ణయాధికార సంస్థలను నింపేందుకు బరితెగించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదాలో గవర్నర్ విశ్వవిద్యాలయ సెనేట్‌లో నిర్దిష్ట సంఖ్యలో నామినేటెడ్ సీట్లను భర్తీ చేయాల్సి ఉంటుంది. కేరళ యూనివర్శిటీ విషయానికి వస్తే, 23 మంది నామినేటెడ్ సభ్యులలో, 17 మందిని ఛాన్సలర్, ఆరుగురిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. 17 నామినేటెడ్ సీట్లలో ఇద్దరు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు, సాంస్కతిక సంస్థలు, మీడియాకు చెందినవారు ఉన్నారు. సాధారణంగా, నామినేషన్ ప్రతిపాదనలను విశ్వవి ద్యాలయంపం పుతుంది. అలా వచ్చిన జాబితాను ఛాన్సలర్ ఆమోదిస్తారు. ప్రత్యేకించి ఈ విషయంలో యూనివర్సిటీలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్ధులనే వర్శిటీ అధికారులు ప్రతిపాదించడం జరిగింది. అయితే, ఈ కేసులో ఛాన్సలంౕగా, అన్ని సంప్రదాయాలు, ప్రజాస్వామిక నిబంధనలను గవర్నరు తుంగలో తొక్కారు. యూనివర్శిటీ ప్రతిపాదించిన పేర్లను తిరస్కరిస్తూ, ఇద్దరు మినహా అన్ని సెనేట్ సీట్లను సంఘ్ పరివార్‌కు చెందిన వ్యక్తులతో నింపేశారు. గవర్నర్ నామినేట్ చేసిన వారిలో ఆరెస్సెస్ అధ్యాపక పరిషత్ ఆఫీస్ బేరర్లు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. పాత్రికేయులు, క్రీడలు, న్యాయవాదులు, సాంస్కతిక వ్యవహారాల కేటగిరీలలో కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన పురుషులు, మహిళలను నియమించారు. మరీ దారుణమైన విషయమేమిటంటే హ్యూమానిటీస్, సైన్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్ విభాగాల్లో మెరిట్ ప్రాతిపదికన యూనివర్సిటీ ఎంపిక చేసి పంపిన నలుగురు విద్యార్థుల స్థానంలో ఆరెస్సెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఎబివిపికి చెందిన నలుగురు విద్యార్థులను గవర్నరు నామినేట్ చేయడం. కాలికట్ యూనివర్శిటీ సెనేట్‌కు కూడా అదే పద్ధతిలో నామినేట్ చేశారు. ఇక్కడ కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన వారే నామినేట్ అయ్యారు. కేరళలోని ఉన్నత విద్యాసంస్థలను కాషాయీకరించేందుకు గవర్నరు ఈ విధంగా బరితెగించడాన్ని.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం ఒక టిడిపితోనే సాధ్యమౌతుంది: టిడిపి ఇన్-చార్జి వెనిగండ్ల




గుడివాడ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరం అవలంటే టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అది సాధ్యమౌతందని టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలం వద్ద మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వలని చేస్తున్న సమ్మెకు టిడిపి నియెజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము మద్ధతు ప్రకటించి సంఘీభావం దీక్షలో కుర్చున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్ పాలన చూస్తుంటే హీట్లర్ పాలన గుర్తుకు వసుందన్నారు. గత 4న్నర సం॥లుగా నియంత పాలన చేస్నునరన్నారు. ఆనాడు పాదయాత్రలో అది చేస్తాం ఇది చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, నేడు ఇచ్చిన హామిలను పూర్తిగా విస్మరించి అందిన కాడికి దోచ్చుకుంటున్నరన్నారు. కరోనా సమయంలో గుడివాడ పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికలు 3గురు మృతి చెందితే వారి కుటుంబలకు ప్రభుత్వం నుండి ఏంటు వంటి డబ్బులు రకాపోవడం బాదకరమన్నారు. గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నాని నేను మెనర్కని అంటు చెప్పాడం తప్ప చేసింది శున్యమన్నారు. చనిపోయిన 3గురు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50వేల చొప్పున లక్షన్నర ఆర్థిక సహాయం తన సొంత నిధుల నుండి ఇవ్వండ జరుగుతుందన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేన పక్షంలో కార్మికుల పోరాటాలకు టిడిపి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వడ్డాది నాగరాజు, మాజీ కౌన్సిలర్ వసంతవాడ పెద్దదుర్గారావు, పంద్రాజు సాంబశివరావు, గడ్డం ప్రకాష్ దాస్, మిక్కిలినేని రమేష్, బాంబాయి శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల అధ్వర్యంలో భవిష్యత్ గ్యాంరెట్ కార్యక్రమం



గుడివాడ : టిడిపి రాష్ట్ర అధిష్టానం అదేశాల మేరకు గురువారం గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పట్టణం 11వార్డులో బూత్ నంబర్ 78,79,80లో నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్‌చౌదరి, నాయకులు సయ్యద్ జబీన్, యూనిట్ ఇంచార్జి కరిములాకల, చంద్రం, సుజాత, మోబిన్, మల్లిక, పాల్గొన్నారు.

## న్యాయవాదులకు సంఘీభావం తెలిపిన నాయకర్




నరసాపురం, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసిపి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూహక్కు చట్టం 27/ 2023 తో ప్రజల ఆస్థులకు భద్రత లేదని ఈ చట్టాన్ని తక్షణవే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నరసాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద న్యాయవాదులు నిర్వహిస్తున్న సామూహిక నిరాహారదీక్షలకు జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, తెదేపా-జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ గురువారం సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న నాయకర్ న్యాయవాదులకు మద్దతు పలికి ఊహకు చట్టం 27/ 2023 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శిబిరంలో నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులకు బొమ్మిడి నాయకర్ నిమ్మరసం అందించి దీక్ష విరమణ చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గంటా కృష్ణ, తోట నాని, వాతాడి రమేష్, పులి భుజంగరావు, వట్టిప్రోలు సతీష్, బొమ్మిడి కృష్ణమూర్తి, బొమ్మిడి సునీత, తోట అరుణ, బొమ్మిడి కృష్ణ కుమారి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, వలవల సావిత్రి, బొమ్మిడి శ్రేయ, మాదం వాసు, బెల్లంకొండ నాయుడు, బళ్ల హనుమంతు, గ్రంధి నాని, యాతం మహేష్, దేశినీడి గంగాధర్, కొప్పాడి కనకరాజు, కోడె శ్రీనివాస్ పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఈవియం గోదాము కు గట్టి బందోబస్తు: జిల్లా కలెక్టర్




మచిలీపట్నం: డిసెంబర్ 28, ప్రజాపాలన :ఈవీఎం గోదాము సురక్షితంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా గురువారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు నిల్వ చేసిన గోదామును తనిఖీ చేశారు. గోదాములోని సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు లెక్క ప్రకారం ఉన్నాయా లేదా గోదాము తాళం చెవులు పక్కాగా ఉన్నాయా లేదా లాగ్ బుక్ ప్రకారం అన్ని వస్తువులు పద్ధతి ప్రకారం సరిగా ఉన్నాయా లేదా పోలీసు బందోబస్తు గట్టి పోలీసు బందోబస్తు ఉందా లేదా పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. జెసిబి, రోలర్లతో మట్టిని చదును చేస్తున్న పనులను పిచ్చి మొక్కలను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్డిఓ కార్యాలయం నుండి ఈవీఎం గోదాము వరకు సిసి రోడ్డును పక్కాగా నిర్మించాలన్నారు. అంతే కాకుండా కలెక్టరేట్ వచ్చే సందర్శకులకు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లను త్వరగా నిర్మించాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్ డిటి శ్యామ్, ప్రణాళిక వాస్తు కళా నిలయం విజయవాడ ప్రొఫెసర్ ప్రాజెక్టు మానిటరింగ్ పిడి కె.వి.రావు పాల్గొన్నారు

## తంటికొండ లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 28.: గోకవరం మండలంలోని తంటికొండ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కొండ శీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 1885 సం:లో స్థాపించబడిందన్నారు. నేటికీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 139 సంవత్సరాలు పూర్తయింది అన్నారు. బ్రిటిష్ పాలలో భారత ప్రజలు స్వాతంత్రం కోసం పోరాడుతుంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందన్నారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అదే పరిస్థితి మరల ఈరోజు భారతదేశానికి రావాలన్నారు. ఎందుకంటే భారతదేశంలో బిజెపి అధికారం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటుపరం చేయడం దేశాన్ని అప్పుల మయం చేస్తూ భారత రాజ్యాంగాన్ని తుంగులో తొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం భారత ప్రజలందరూ ఏకం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జనవరి 14 నుండి న్యాయయాత్ర చేస్తున్నారన్నారు. ఈ యాత్రలో భారత దేశ ప్రజలందరూ న్యాయం కోసం ధర్మం కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం రాహుల్ గాంధీతో కలిసి నడవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కొండా శ్రీను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## డిసెంబరు 30న అయోధ్యను సందర్శించి ఆరు వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాన మంత్రి...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అయోధ్య నగరంలోని అభివృద్ధి పనులలో భాగంగా ఈనెల 30 న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యను సందర్శించి ఉదయం 11:15 సమయంలో అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించనున్నారు. ఆ తరువాత నూతన అమృత్ భారత్ రైళ్లు, వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు. ఈ సందర్భంగా అనేక ఇతర రైల్వే ప్రాజెక్టులను కూడా ఆయన జాతికి అంకితం చేయనున్నారు. మధ్యాహ్నం సుమారు 12:15 గంటలకు, కొత్తగా నిర్మించిన అయోధ్య విమానాశ్రయాన్ని ప్రధాని ప్రారంభించిన అనంతరం మధ్యాహ్నం సుమారు 1 గంటలకు ఒక బహిరంగ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలో రూ. 15,700 కోట్ల కంటే ఎక్కువ విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభించి, శంకుస్థాపనచేసి జాతికి అంకితం చేస్తారు . వీటిలో అయోధ్య, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి సుమారు రూ. 11,100 కోట్ల విలువైన ప్రాజెక్టులు, ఉత్తరప్రదేశ్ అంతటా ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన రూ. 4600 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయి. అయోధ్యలో ఆధునిక ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, అనుసంధానాన్ని మెరుగుపరచడం, నగరం యొక్క గొప్ప చరిత్ర, వారసత్వానికి అనుగుణంగా దాని పౌర సౌకర్యాలను పునరుద్ధరించడం పై ప్రధానమంత్రి దృష్టి సారించారు .

అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్

అయోధ్య రైల్వే స్టేషన్ మొదటి దశ - రూ. 240 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో అభివృద్ధి చేయబడిన అయోధ్య రైల్వే స్టేషన్ను అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్ అని పిలుస్తారు . మూడు అంతస్తుల ఆధునిక రైల్వే స్టేషన్ భవనంలో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుడ్ ప్లాజాలు, పూజ అవసరాల కోసం దుకాణాలు, సామానులను భద్రపర్చే రూమ్‌లు, పిల్లల సంరక్షణ గదులు, ప్రయాణికులు వేచి ఉండే హాళ్లు వంటి అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి . స్టేషన్ భవనం 'అందరికి అందుబాటులో ఉంటుంది' మరియు 'ఐ. జి. బి. సీ చే సర్టిఫైడ్ గ్రీన్ స్టేషన్ భవనం'.

అమృత్ భారత్ రైళ్లు, వందే భారత్ రైళ్లు, ఇతర రైలు ప్రాజెక్టుల ప్రారంభం.

అయోధ్యలో ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లో జరుగనున్న కార్యక్రమంలో ప్రధాని దేశంలోని సూపర్‌ఫాస్ట్ ప్యాసింజర్ రైళ్లలో కొత్త కేటగిరీని - అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ని జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు -. అమృత్ భారత్ రైలు అనేది ఎయిర్ కండిషన్ లేని కోచ్‌లతో కూడిన ఎల్. ఎచ్. బి పుష్ పుల్ రైలు త్వరితగతిన వేగం అందుకోవడం కోసం ఈ రైలు రెండు చివర్లలో లోకోలను కలిగి ఉంటుంది. ఈ రైల్ ఆకర్షణీయంగా డిజైన్ చేయబడిన సీట్లు, మెరుగైన లగేజీ ర్యాక్, తగిన మొబైల్ హోల్డర్‌తో మొబైల్ ఛార్జింగ్ పాయింట్, ఎల్.ఈ.డి లైట్లు, సీ. సీ. టి. వీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి మెరుగైన సౌకర్యాలను రైలు ప్రయాణీకులకు అందిస్తుంది ఆరు నూతన వందే భారత్ రైళ్లను కూడా ప్రధాన మంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు . దర్భంగా-అయోధ్య-ఆనంద్ విహార్ టెర్మినల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, మాల్డా టౌన్-సర్ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినస్ ( బెంగళూరు ) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రెండు అమృత్ భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు . ప్రధాన మంత్రి వీటితో పాటు మరో ఆరు వందే భారత్ రైళ్లను కూడా ప్రధాన మంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు . వీటిలో శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా -న్యూ ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌బీ అమృత్‌సర్-ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌బీ కోయంబత్తూరు-బెంగళూరు కాంట్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌బీ మంగళూరు- మడ్గావ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌బీ జల్నా - ముంబై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మరియు అయోధ్య -ఆనంద్ విహార్ టెర్మినల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి . ఈ ప్రాంతంలో రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు రూ. 2300 కోట్ల విలువైన మూడు రైల్వే ప్రాజెక్టులను కూడా ప్రధాన మంత్రి జాతికి అంకితం చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్‌లలో రూమ చకేరి-చందేరి మూడవ లైన్ ప్రాజెక్టుబీ జౌన్‌పూర్ -తులసీ నగర్‌బీ అక్బర్‌పూర్- అయోధ్యబీ సోహవల్-పత్రాంగ మరియు సఫ్దర్‌గంజ్-రసౌలీ విభాగంలో జౌన్‌పూర్- అయోధ్య-బారాబంకి సెక్షన్ లోని డబ్లింగ్ ప్రాజెక్ట్ లు మరియు మల్హౌర్-దాలిగంజ్ రైల్వే సెక్షన్ లో డబ్లింగ్ మరియు విద్యుదీకరణ ప్రాజెక్ట్ లు ఉన్నాయి






















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్
హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పిఏ సూసైడ్

చిత్తూరు: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ప్రైవేట్ పిఏగా పనిచేస్తున్న రవి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రవి నాలుగున్నర ఏళ్ల పాటు తిరుమల దర్శన వ్యవహారాలను నడిపించారు. ఇంటి వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నూకానమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు డిసెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని చింతలపాడు గ్రామంలో వేంచేసి యున్న నూకానమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాల లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే చింతలపాడు నూకానమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలలో పాల్గొన డం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణ, కృ పాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిం చాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆల య కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరిం చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు

# భారీ బహిరంగసభలకు బీజేపీ, జనసేన ప్లాన్

విజయవాడ, డిసెంబర్ 28, :ఎన్నికలకు దూకుడు పెంచుతోంది టీడీపీ. వచ్చే నెల(జనవరి) నుంచి భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నారు టీడీపీ నేత చంద్రబాబు. ఇప్పటికే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్(పీకే)తో భేటీ అయిన చంద్రబాబు, లోకేశ్.. పీకే ప్రణాళికలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా 25 పార్లమెంట్ స్థానాల్లో 25 బహిరంగ సభలు నిర్వహించే యోచనలో ఉన్నారు చంద్రబాబు. ప్రతి బహిరంగ సభకు లక్షమంది హాజరయ్యేలా ప్రణాళిక రచిస్తున్నారు. చంద్రబాబు సభలకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తోంది టీడీపీ. చంద్రబాబు 25 సభలు ఎక్కడ నిర్వహించాలి? అనే అంశంపైనా ప్రణాళిక రచిస్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ ఇచ్చిన సలహాలు, సూచనలను అమలు పరచనుంది. జనవరిలో పూర్తి ప్రణాళికను అమలు చేయబోతున్నారు. ప్రతి పార్లమెంట్ స్థానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని, ఆ సభలో లక్ష మంది జనసమీకరణ చేయాలని చంద్రబాబుకు సలహా ఇచ్చారు పీకే. దీనిపై పార్టీ సీనియర్ నేతలతో చంద్రబాబు చర్చించారు. జనవరి 5 నుంచి రాయలసీమ నుంచి ఈ బహిరంగ సభల కాన్సెప్ట్ ను చంద్రబాబు ప్రారంభించ బోతున్నారని సమాచారం. రోజుకు రెండు బహిరంగ సభలు అంటే ఒక్కో పార్లమెంటు పరిధిలో ఒక్కో సభ ఏర్పాటు చేయబోతున్నారు. అయితే ఒక బహిరంగ సభ చాలని పార్టీ నేతలు చంద్రబాబుకు సలహా ఇస్తున్నారు. సభలు రోజుకు ఒకటా? రెండా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. జనవరి 5 నుంచి చంద్రబాబు ప్రజల మధ్య ఉండబోతున్నారు అనేది మాత్రం ఖాయంగా తెలుస్తోంది. పార్లమెంటుకు ఒక బహిరంగ సభ చొప్పున 25 సభలు పూర్తి చేయాలని చంద్రబాబు ఆలోచనగా ఉంది. మరోవైపు రేపటి నుంచి చంద్రబాబు కుప్పం పర్యటనకు వెళ్తున్నారు. జనవరి 1న పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 2వ తేదీన పీకే ఆలోచనలకు తగ్గట్టు బలహీనవర్గాలకు సంబంధించిన ప్రచార రథాలను ప్రారంభించ బోతున్నారని సమాచారం. ఒక పార్లమెంటు స్థానానికి రెండు ప్రచార రథాలను ప్రారంభించ బోతున్నారు. అంటే 25 పార్లమెంటు స్థానాలకు సంబంధించి 50 ప్రచార రథాలను రెడీ చేయనున్నారు. జనవరి 2న ప్రచార రథాలను చంద్రబాబు లాంచ్ చేయబోతున్నారు. 5వ తేదీ నుంచి పార్లమెంటుకు ఒక బహిరంగ సభను చంద్రబాబు ప్రారంభించబోతున్నారు. జనవరి నెలాఖరుకల్లా ఈ బహిరంగ సభల కాన్సెప్ట్ ను పూర్తి చేయాలని కూడా నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి తిరుపతిలో మ్యానిఫెస్టోను రిలీజ్ చేసే అవకాశం ఉంది. మొత్తంగా పీకే ప్రణాళికలను పూర్తి స్థాయిలో చంద్రబాబు అమలు జరుపుతున్నారు. బీసీ కాన్సెప్ట్ కావొచ్చు, పార్లమెంటుకు ఒక బహిరంగ సభ కావొచ్చు.. మొత్తంగా పీకే ఇచ్చిన స్కెచ్ ప్రకారమే టీడీపీ ముందుకెళ్తోంది.

## తండ్రి, కొడుకుల మధ్య పార్టీ చిచ్చు

కాకినాడ, డిసెంబర్ 28,:: రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోన్న వైసీపీ రాష్ట్రంలో పలు చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానాల మార్పు అనివార్యం చేసింది. ఇప్పటికే ఐ ప్యాక్ ద్వారా సర్వే రిపోర్టులు తెప్పించుకున్న అధిష్ఠానం ఆ దిశగా అభ్యర్థులు మార్పులు గురించి దృష్టిసారించింది. కానీ ఈ మార్పులు ప్రక్రియలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలో మాత్రం తండ్రీ కొడుకుల మధ్య గ్యాప్ పెరిగేలా చేస్తోందన్న చర్చ జరుగుతోంది. ఎస్సీ రిజర్వుడు స్థానం అయిన అమలాపురం నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో గెలుపొందిన పినిపె విశ్వరూప్ సీనియర్ కావడంతో సామాజిక సమీకరణల్లో భాగంగా మంత్రి పదవి దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన రవాణాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల సీఎం జగన్‌తో జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్‌ను మార్చనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి సైలెంట్‌గా వచ్చేసిన విశ్వరూప్ నియోజకవర్గంలో తన పని తాను చేసుకుపోతున్నారు. ఆయన కుమారుడు పినిపే శ్రీకాంత్ కూడా టిక్కెట్టు కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలోనే విశ్వరూప్‌కు బదులు నియోజకవర్గ ఇంచార్జ్‌గా తనయుడు శ్రీకాంత్‌ను నియమంచనున్నారని ప్రచారం జరిగింది. దీంతో తండ్రీ కొడుకుల మధ్య కొంత మనస్పర్ధలు తారాస్థాయికి చేరినట్లు పార్టీ క్యాడర్‌లోనే చర్చ జరుగుతోంది. మంత్రి పినిపె విశ్వరూప్‌కు పార్టీ క్యాడర్‌లో బాగానే పట్టు ఉంది.. అమలాపురం అల్లర్ల కేసుల కారణంగా కొన్ని వర్గాలు దూరమైనా సీనియర్ నాయకులు, ద్వితీయ శ్రేణి విశ్వరూప్‌తోనే ఉంది. గతేడాది జరిగిన హార్ట్ సర్జరీ కారణంగా చిన్న కుమారుడు శ్రీకాంత్‌ను వెంటబెట్టుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు ఆరోగ్యం కుదుటపడడంతో పూర్తిగా యాక్టివ్ అయ్యారు. దీంతో ఆయనే తిరిగి పోటీ చేయాలని పార్టీ క్యాడర్ నుంచి వస్తున్న డిమాండ్. అయితే విశ్వరూప్‌కు టిక్కెట్టు రాకపోవచ్చునే చర్చ జరుగుతోంది. అదే టైంలో తనయుడు శ్రీకాంత్‌కి టిక్కెట్టు రావచ్చనే ప్రచారం ఊపందుకుంది. దీన్ని ఓ వర్గం వైసీపీ లీడర్లు సమర్ధిస్తుంటే సీనియర్లు, మరికొందరు నాయకులు వ్యతిరేకిస్తున్నారు. అమలాపురం అల్లర్ల కేసుల్లో దూరమైన వర్గాలు మినహా మిగతా వర్గాలన్నీ విశ్వరూప్ పక్షానే ఉన్నాయి. వాళ్లంతా శ్రీకాంత్‌కు టికెట్ ఇస్తారనే వాదనను వినడానికి కూడా ఇష్టపడటం లేదట. ఈసారికి విశ్వరూప్‌కు పార్టీ టిక్కెట్టు కేటాయించాలని బలంగా డిమాండ్ చేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే విశ్వరూప్‌ను కలిసి మీ వెంటే ఉంటాం అంటూ మద్దతు తెలుపుతున్నారట. తండ్రిని విభేదిస్తోన్న తనయుడు శ్రీకాంత్ పార్టీలో కొందరితో టచ్‌లోకి వెళ్లడంతో కుటుంబంలోనే పార్టీలో కూడా ఒకింత అసహనం కలుగుతోందట. విశ్వరూప్‌ను వ్యతిరేకించే వారితో తనయుడు మంతనాలు సాగిస్తున్నాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తండ్రి ప్రత్యర్థులను తనకు అనుకూలంగా ప్రచారం చేయించుకుంటున్నారట. విశ్వరూప్ కుమారుడికి టిక్కెట్టు ఇస్తే అభ్యంతరం లేదని పార్టీ పెద్దల వద్దకు రాయబారం పంపిచారట. అధిష్టానం ఇంకా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయకుండానే అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు తనకే ఇచ్చినట్టు ప్రచారం చేయించుకుంటున్నారు. ఏది ఏమైనా అసెంబ్లీ ఇంచార్జ్‌ల మార్పు మంత్రి విశ్వరూప్ కుటుంబంలో మనస్పర్ధలు రగల్చిందని మాత్రం పలువురు చెప్పుకుంటున్నారు.

## జనవరిలో రాహుల్ ఏపీ టూర్



విజయవాడ, డిసెంబర్ 28, : ఏపీలో రాహుల్ గాంధీ పర్యటనకు ముహూర్తం ఖరారైంది. జనవరి 9న విశాఖపట్నంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొనే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడంతో ఏపీలో కూడా ఎంతోకొంత ప్రభావం ఉంటుందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. ఏపీ రాజకీయాల్లో 2014 నుంచి స్తబ్దత ఏర్పడింది. పార్టీ అధ్యక్షులను మారుస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండట్లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను రఘువీరా రెడ్డి, శైలజానాథ్ నిర్వహించారు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ కోలుకోలేని విధంగా దెబ్బతింది. దాదాపు తొమ్మిదిన్నరేళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొంతైనా ఏపీ కాంగ్రెస్‌కు ఉత్సాహాన్నిస్తుందని భావిస్తున్నారు. మరోవైపు ఏపీ కాంగ్రెస్ పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. జనవరి 9న ఏపీలో రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందని ప్రాథమికంగా నిర్ణయించారు. విశాఖపట్నంలో జరిగే స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఏపీకి సంబంధించిన కీలక ప్రకటనలు చేయనున్నారు. విభజన హామీల అమలుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హోదా వంటి అంశాలపై రాహుల్ ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా వైఎస్ కుమార్తె షర్మిలను కాంగ్రెస్ పార్టీ బరిలో దింపుతుందని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెకు అంతకు మించిన బాధ్యతలు అప్పగిస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. స్టార్ కాంపెయినర్‌గా అధికార పార్టీపై షర్మిల అస్త్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోందిప్రస్తుతం ఏపీలో వైఎస్సార్సీపీ ఉన్న క్యాడర్‌లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓటు బ్యాంకులు మొత్తం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి చెందినవే కావడంతో అయా వర్గాలను షర్మిల ద్వారా కాస్తైనా వెనక్కి రప్పించాలని తటస్థ ఓటర్లు, పట్టణ ప్రాంత మధ్యతరగతి ఓటర్లను లక్ష్యంగా చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. జనవరిలోనే షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఏపీ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సైతం షర్మిల రాకను స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు.

## వలంటీర్ల ఆగ్రహానికి కారణం ఏమిటీ...?

తిరుపతి, డిసెంబర్ 28, :ఏపీలో వాలంటీర్లు అక్కడక్కడా తమ అసంతృప్తి స్వరం వినిపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని కూడా కొన్నిచోట్ల బహిష్కరించారు. అయితే అంగన్వాడీ సమ్మెలాగా ఇది రాష్ట్రమంతా విస్తరించలేదు. కొన్ని జిల్లాల్లో, కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వాలంటీర్లు తమ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఆందోళనలకు దిగుతున్నారు. జీతం విషయంలో గతంలోనే వాలంటీర్లు పెద్ద ఉద్యమం చేశారు, అయినా ఫలితం లేదు. అది ఉద్యోగం కాదని, సేవ అని తేల్చి చెప్పారు జగన్. వాలంటీర్లకు నగదు అవార్డులు ప్రకటించి వారిని కాస్త శాంతపరిచారు. ఇటీవల వాలంటీర్లకు జీతాలు పెంచుతామని మంత్రి ప్రకటించినా అది అధికారికం అవునో కాదో తేలాల్సి ఉంది. ఈ దశలో వాలంటీర్లు ఆందోళనబాట పట్టారు. తమ జాబ్ చార్ట్ లోని విధులకంటే, ఎక్కువ పనులు చేయించుకుంటున్నారని అంటున్నారు. అన్ని పనులకు తమనే వినియోగిస్తున్నారని తమపై అనవసర ఒత్తిడి పెరిగిపోతోందనేది వారి వాదన. జాబ్ చార్ట్ ప్రకారమే తమకు విధులు కేటాయించాలనేది వారి ప్రధాన డిమాండ్. అసలు వాలంటీర్ అనే పోస్ట్ లు సృష్టించింది సీఎం జగన్. అలాంటిది ఆయన్నే వాలంటీర్లు వ్యతిరేకిస్తారా అనేది అనుమానమే. ఒకవేళ టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటీర్ల పోస్ట్ లు ఉంటాయో ఊడతాయో ఎవరికీ తెలియదు. ఈ దశలో వారు జీతాల కోసం డిమాండ్ చేసి జగన్ కి వ్యతిరేకంగా పని చేస్తారని ఊహించలేం. ఒకవేళ అదే నిజమైతే అది జగన్ స్వయంకృతాపరాధమేనని చెప్పాలి అంటున్నారు విశ్లేషకులు. వాలంటీర్ ఉద్యోగాలిచ్చి, వారికి గౌరవ వేతనం ఇచ్చి, క్యాష్ అవార్డులు ఇస్తూ, పేపర్ బిల్లులు చెల్లిస్తూ, స్మార్ట్ ఫోన్లు ఇచ్చినా కూడా వారు జగన్ కి వ్యతిరేకంగా మారారంటే అది ఆయన చేసిన తప్పే అనుకోవాలి అంటున్నారు. వాలంటీర్లపై వైసీపీ నేతలకు కూడా పెద్దగా గౌరవం లేదనే విషయం ఇటీవల పలు సందర్భాల్లో బయటపడుతోంది. వారిని ప్రజల సేవకులుగా కాకుండా పార్టీ కార్యకర్తల్లా చూస్తున్నారు నేతలు. పార్టీ వ్యవహారాలను కూడా వారికి అప్పగిస్తున్నారు. ఎక్కడ ఏ పార్టీ మీటింగ్ జరిగినా వాలంటీర్లకు కూడా జన సమీకరణ బాధ్యతలు అప్పగిస్తున్నారు. పైగా ఇటీవల వాలంటీర్లకు పోటీగా గృహసారథులను కూడా రంగంలోకి దింపారు. తాజాగా తంబళ్లపల్లి వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ గా మారాయి. వాలంటీర్ల జీతాలు పెంచలేదంటున్నారని, వారి కష్టానికి తగ్గ ఫలితం దక్కలేదని బాధపడుతున్నారని.. వారు బాధ పడాల్సిన అవసరం లేదన్నారు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి. అసలు వారికి ఉద్యోగం వచ్చిందే గొప్ప అని తేల్చి చెప్పారు. వాలంటీర్లు జీతం కోసం కాకుండా గౌరవం కోసం పని చేయాలని సలహా ఇచ్చారు. వాలంటీర్లతో తమ సొంత పనులేమీ చేయించడం లేదు కదా అని ప్రశ్నించారు. అసలు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కలసి ఏమేం చేస్తున్నారో అందరికీ తెలుసని, అయినా తాము పట్టించుకోవడం లేదు కదా అని చెప్పారు. వాళ్లు పనిచేయకపోతే.. కష్టపడేవారే దొరకరా అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. మొత్తానికి వాలంటీర్ల వ్యవహారం కాస్త చినికి చినికి గాలివానలా మారేలా ఉంది. ఏపీలో గ్రామ, వార్డు వాలంటీర్లెవరూ 5వేల జీతంతో సంతృప్తిగా లేరు. అదే సమయంలో జీతం విషయంలో ప్రభుత్వం కచ్చితంగా ఉండటంతో పనుల విషయంలో కూడా వారు లైట్ తీసుకుంటున్నారు. సామాజిక పెన్షన్ల విషయంలో మాత్రం వారు కచ్చితంగా సమయపాలన పాటిస్తున్నారు. ఒకవేళ వాలంటీర్ వ్యవస్థ అసంతృప్తిలో ఉంటే మాత్రం కచ్చితంగా వైసీపీకి నష్టం జరుగుతుందనే చర్చ నడుస్తోంది.

## ఆందోళన కల్గిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

దేశంలో రైతుల ఆత్మహత్యల కన్నా విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయన్న కఠిన వాస్తవాన్ని వెల్లడించింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణ భాధ్యత ప్రభుత్వంపై, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉంది. చదువు ఒక్కటే సర్వం కాదనీ, అది జీవితంలో ఒక భాగం మాత్రమే అని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలి. చదువుల ఒత్తిడితో ముక్కు పచ్చలారని రెండు పదుల వయసులోనే పసిప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. చదువుల ఒత్తిడి వల్ల, తల్లిదండ్రుల కలలు నెరవేర్చలేమనే బాధతో విద్యా కుసుమాలు నేలరాలుతున్నాయి. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక పసి ప్రాణాలు అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నాయి. చాలా మంది విద్యార్థులు ఈ నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు ఎంతో కష్టపడి సిద్ధం అవుతున్నారు. ఈ పరీక్షలకి కోచింగ్ ఇవ్వడంలో రాజస్థాన్ రాష్ట్రంలోని కోటా అనే ప్రాంతం చాలా ప్రసిద్ధి గాంచింది. నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల కోచింగ్‌కు కోటాను ఎడ్యుకేషన్ హబ్‌గా భావిస్తారు. ఇక్కడికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు భారీగా వచ్చి చదువుతూ ఉంటారు. ఇదంతా నాణేనికి ఒకవైపు అయితే పరీక్షకు సిద్ధం అయ్యే సమయంలో చాలా మంది విద్యార్థులు ఆ ఒత్తిడిని తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రాజస్థాన్‌లోని కోటలో దాదాపు రెండు లక్షలకు పైగా విద్యార్థులు వివిధ రకాల కోర్సులకు శిక్షణ పొందుతున్నారు. అక్కడ కోచింగ్ సెంటర్‌లు పుట్టగొడుగుల్లా పుట్టకొచ్చాయి. ఇక్కడ కోచింగ్ తీసుకునే విద్యార్థుల్లో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లోని రైతు కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. ఇక్కడ కోచింగ్ తీసుకుంటే భవిష్యత్తు బాగుపడుతుందనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు లక్షలు పెట్టి తమ బిడ్డల్ని ఈ కోర్సుల్లో చేర్పిస్తున్నరు. వారు ఇక్కడ చేరిన తర్వాత ఇంటికీ, తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువు, పరీక్షల ఒత్తిడిని భరించలేక పరీక్షలో క్వాలిఫై అయితామో లేదా అనే భయంతో, దీనికి తోడు కోచింగ్‌లో భాగంగా నిర్వహించేటటువంటి ఇంటర్నల్ పరీక్షల్లో తక్కువ మార్కులు రావడంతో ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా వీక్లీ టెస్ట్ నిర్వహించి ఫలితాలు వచ్చినప్పుడే ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడడం గమనార్హం. గత పదేళ్ల నుండి ఇక్కడ చదువుతున్న విద్యార్థుల్లో దాదాపు 100 మందికి పైగా చనిపోయినట్టు లెక్కలు చెబుతున్నాయి. ఈ సంఖ్య గత సంవత్సరం నుంచి గణనీయంగా పెరిగిపోయింది. దాదాపు నెలకు ఇద్దరు ముగ్గురు చొప్పున విద్యార్థులు తమ ప్రాణాలను తీసుకుంటున్నారు. కేవలం ఈ సంవత్సరంలోనే దాదాపు 30 మంది విద్యార్థుల వరకు తమ ప్రాణాలను తీసుకున్నారు. రెండు నెలల క్రితం ఒకే రోజులో కేవలం ఒక గంట వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు తమ ప్రాణాలను తీసుకోవడం గమనార్హం. రాజస్థాన్ ప్రభుత్వం సెప్టెంబర్ అక్టోబర్ నెలలో విద్యార్థులకు ఎటువంటి టెస్టులు నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేసింది. మానసిక ఆరోగ్య నిపుణులతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తూ, ఆత్మహత్యల నివారణకు ఒత్తిళ్లకు గురైనటువంటి విద్యార్థులలో ధైర్యం నింపేందుకు టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్లకు అధికారులు కూడా ఊహించని స్థాయిలో ఫోన్లో వస్తుండడం కూడా విద్యార్థులు ఎంత మానసిక ఒత్తిడికి గురవుతున్నారో తెలుపుతుంది. విద్యార్థులకు ప్రతి బుధవారాన్ని సెలవు దినంగా ప్రకటించింది రాజస్థాన్ ప్రభుత్వం. ఆత్మహత్యలు విపరీతంగా పెరుగుతూ ఉండటంతో రాజస్థాన్ పోలీసులు 'దర్వాజే పే దస్తక్' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో హాస్టల్ వార్డెన్లను, మెస్ వర్కర్లను భాగం చేసి, ప్రతిరోజు రాత్రి 11 గంటలకి వార్డెన్ ప్రతి ఒక్క విద్యార్థి గదికి వెళ్లి వారి స్థితిని గమనించాల్సిందిగా ఆదేశించారు. అంతేకాకుండా ఏ విద్యార్థి ప్రవర్తనలోనైనా ఏ కొంచెం మార్పు కనిపించినా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాజస్థాన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం 2015లో 18 మంది, 2016లో 17 మంది, 2017లో ఏడుగురు, 2018లో 20 మంది, 2019లో 18 మంది, 2022 లో 15 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. కరోనా కారణంగా విద్యా సంస్థలు మూత పడటంతో 2020-21 సంవత్సరాల్లో ఆత్మహత్యలు లేవు. ఇన్ని సంవత్సరాలుగా ఇంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కూడా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పు రావడం లేదు. రోడ్ల పైన ఆకర్షించే టాపర్ల ఫోటోల బ్యానర్లను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు వారి బిడ్డల్ని కూడా అలాగే కావాలని కలలు కంటున్నారు. అలా అనుకోవడంలో తప్పులేదు కానీ, విద్యార్థుల అభిరుచులను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం చదువుని మాత్రమే వారి పసి మెదళ్లపై రుద్దుతున్నారు. అప్పుడప్పుడే లోకం అంటే ఏంటో తెలుస్తున్న వయసులో అంత ఒత్తిడిని తట్టుకోలేకపోవడంతో విద్యార్థులు ప్రాణాలు వదిలేస్తున్నారు. జీవితమంటే చదువు ఒక్కటే కాదు. విద్యారంగంలోనే కాకుండా నేడు భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల్ని కేవలం విద్యా రంగంలోనే కాకుండా అనేక ఇతర రంగాల్లో కూడా ప్రోత్సహించాలి. ప్రభుత్వాలు కూడా విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రత్యేక దృష్టిసారించి ఆత్మహత్యలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అన్నా, చెల్లెల్ల మధ్య పొలిటికల్ వార్

విజయవాడ, డిసెంబర్ 28, ప్రజాపాలన ప్రతినిధి : జగనన్న వదిలిన బాణం షర్మిల. 2012లో మరో ప్రజా ప్రస్థానం పేరుతో జరిగిన పాదయాత్రలో షర్మిల పదే పదే వల్లె వెసిన డైలాగ్ ఇది. ఆ బాణం ఇప్పుడు అటు ఇటు తిరిగి జగనన్న మీదకే రావడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తి పరిణామంగా చెప్పవచ్చు. తను విడిచిన బాణం తన మీదకే రావడం నిజంగా జగన్ కు మింగుడు పడని విషయమే. అయితే ఏపీ రాజకీయల్లో తిరిగి అడుగు పెటుతున్న తరుణంలో షర్మిల రాజకీయ నిర్ణయం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూద్దాం.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల చేపట్టిన మరో ప్రజా ప్రస్తానం పాదయాత్ర ఓ రికార్డు. ఇదుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు 3,800 కిలోమీటర్లు నడిచిన మహిళగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకుంది. ఏపీ రాజకీయాల్లో వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున కీలక పాత్ర పోషించిన షర్మిల. ఆ తర్వాత అన్న జగన్ తో ఏర్పడిన రాజకీయ, కుటుంబ పరమైన విబేధాల కారణంగా తెలం గాణలో తన రాజకీయ భవిష్యత్తును నిర్మించుకుందుకు సిద్ధమయింది. జులై 8, 2021న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించింది. తెలంగాణలో ఉద్యమ పార్టీగా పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను, ఆ పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ సభలు, సమావేశాలు, ప్రెస్ మీట్లు పెట్టడం జరిగింది. తెలంగాణలో పాద యాత్ర నిర్వహించారు. చాలా చోట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు, వైఎస్ఆర్టీపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. దీంతో పోలీసులు ఆ యాత్రకు బ్రేక్ వేశారు. తెలంగాణలో దూకుడైన రాజకీయాలు చేసేందుకు షర్మిల ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. పరుష పదజాలంతో అప్పటి సీఎం కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. కాని 2023 ఎన్నికల్లో అనూహ్యమైన నిర్ణయాన్ని షర్మిల తీసుకున్నారు. తమ పార్టీ పోటీ చేస్తే ఓట్లు చీలి బీఆర్ఎస్ పార్టీకి లాభం చేకూరుతుందని అందుకే పోటీ చేయబోమని చెప్పిన షర్మిల కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దీంతో వైఎస్ఆర్ టీపీ పార్టీ నేతలు , కార్యకర్తలు కొందరు ఆ పార్టీని వీడి వివిధ పార్టీల్లో చేరారు. అప్పటి వరకు తమను తిప్పించుకుని తీరా ఎన్నికల సమయంలో నట్టేట ముంచారంటూ నాయకులు విమర్శించారు. చివరకు షర్మిల తన నిర్ణయానికి గాను పార్టీ నేతలకు, కార్యకర్తలకు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో వైఎస్ఆర్ టీపీ ప్రభావం ఏ మాత్రం లేదని తెలిసి ముందుగానే షర్మిల కాడి వదిలేశారా అన్న చర్చ నేడు సాగుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓవైపు బలంగా ఉంటే, కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అనూహ్యంగా బలోపేతం అయింది. బీఆర్ఎస్ కు ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్ అవతరించింది. బీజేపీ తన బలం మేరకు సీట్లు గెల్చుకునే దిశగా ఎన్నికల నాటికి అడుగులు వేస్తున్నాయి. ఈ తరుణంలో ఒంటరిగా పోటీ చేసి ఒక్క సీటు గెల్చుకోకపోతే పార్టీ దుకాణం మూయాల్సిన పరిస్థితి. పాలేరులో పోటీ చేస్తానని ప్రకటించిన షర్మిల అక్కడ గెలవకపోతే పార్టీ అధ్యక్షురాలిగా తన నాయకత్వంపై ఎవరికీ నమ్మకం లేని పరిస్థితి ఏర్పడుతుంది. కాంగ్రెస్ తో పొత్తు ఉంటే కనీసం పాలేరులో పోటీ చేసి గెలవచ్చు అనుకున్న వైఎస్ ఆర్టీపీ అధినేతకు, తెలంగాణ కాంగ్రెస్ నేతలు పొత్తు పెట్టుకోవడానికి






అభ్యంతరాలు చెప్పడంతో తన పార్టీతో పాటు తాను ఎన్నికల బరి నుండి తప్పుకుని, కాంగ్రెస్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తన పార్టీని తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయించినా, తాను స్వయంగా పాలేరులో పోటీ చేసి ఓడిపోయినా ఆ తర్వాతి ఎన్నికల ఫలితాలు తనకు రాజకీయ సమాధి కట్టే అవకాశాలు ఉండటంతోనే కాంగ్రెస్ కు మద్ధతు ఇచ్చి ఎన్నికల పోటీ నుండి విరమించుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు సైతం షర్మిలతో జట్టు కట్టేందుకు సిద్ధపడకపోవడం, రానున్న రోజుల్లో షర్మిల పాత్ర తెలంగాణలో ఉండటం, పార్టీకి నష్టదాయకమని తెలంగాణ నేతలంతా ముక్తకంఠంతో కాంగ్రెస్ అధిష్టానానికి చెప్పడంతో షర్మిల తన రాజకీయ భవిష్యత్తు విషయంలో అయోమయంలో పడిందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణలో షర్మిల రాజకీయాలకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు అడ్డు చెప్పడంతో కాంగ్రెస్ అధిష్టానం తన వ్యూహాన్ని మార్చింది. తెలంగాణలో కాకుండా ఏపీ రాజకీయాల్లో షర్మిలను దింపేందుకు రంగం సిద్దం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అధిష్టానం షర్మిలను కూడా ఒప్పించింది. తెలంగాణలో పార్టీని వీలినం చేసి, ఏపీలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని సూచించింది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తెలంగాణలో ప్రభావం చూపింది. ఇక తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ ప్రభావం ఏపీపైన ఎంతో కొంత ఉంటుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. అందుకు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిలను బరిలోకి దింపి కాంగ్రెస్ ను బలోపేతం చేయాలన్న వ్యూహంతో పార్టీ షర్మిలను దగ్గరకు తీసుకుంటుందని ఏపీ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వై.ఎస్ బొమ్మతో రాజకీయాలు చేస్తోన్న జగన్ ను అడ్డుకోవాలన్నా, టీడీపీ-జనసేన వంటి పార్టీలను ఎదుర్కోవాలన్నా కాంగ్రెస్ కు వై.ఎస్ కుమార్తెగా షర్మిల పని చేస్తుందన్నది కాంగ్రెస్ యోచన. అందుకే పీసీసీ చీఫ్ బాధ్యతలు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమా చారం.రాజకీయాల్లో భాగంగా షర్మిల చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. తాను తెలంగాణ కోడల్ని అని పుట్టి పెరిగింది హైదరాబాద్ లోనే అని, తాను తెలంగాణ పక్షపాతినని చెప్పుకున్న తీరు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో షర్మిల ప్రయాణానికి ఆటకం అవుతుందేమో అన్న భయం కాంగ్రెస్ వర్గాల్లో ఉంది. అంతే కాకుండా తాను తెలంగాణ ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తానని చెప్పడం, పోలవరం అయినా, పులిచింతల అయినా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతానని వ్యాఖ్యానించడం జరిగింది. ఇప్పుడు ఏపీ ప్రజలకు తాను ఏపీ ప్రయోజనాల కోసం పోరాడతానని ఎలా చెప్తుందన్న ప్రశ్నలు తలెస్తుతున్నాయి. అంతే కాకుండా వైఎస్ ఆర్టీ పీ ఏర్పాటు సమయంలో తన అన్న పార్టీకి వ్యతిరేకంగా చంద్రబాబు పోరాడుతున్నారని, కేసీఆర్ కు వ్యతిరేకంగా తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అప్పుడు చంద్రబాబును పొగుడుతూ మాట్లాడటం, ఇటీవల లోకేష్ కు క్రిస్మస్ కానుకలు పంపడంతో షర్మిల తీరు ఏంటో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జగన్ కు వ్యతిరేకంగా చంద్రబాబుకు మద్ధతుగా రాజకీయాలు ఉంటాయా అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీలో కాంగ్రెస్ జీరో అయింది. ఆ పార్టీలోని నేతలంతా వైఎస్ ఆర్సీపీ పార్టీలో చేరారు. మరి కొందరు టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకైన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లన్నీ జగన్ వెంట తరలి వెళ్లాయి. 2014 నుండి ఇప్పటి దాకా ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ ఉనికే లేని పరిస్థితి. ఈ క్రమంలో జగన్ టార్గెట్ గా కాంగ్రెస్ షర్మిలను దింపుతుందన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. టీడీపీ ఓటు బ్యాంకు టీడీపీకి ఏలానో ఉంది. కాంగ్రెస్ కు తిరిగి లీడర్లు, క్యాడర్, ఓటు బ్యాంకు తరలి రావాలంటే అది జగన్ పార్టీ నుండే అని విశ్లేషిసున్నారు. ఇదే టార్గెట్ గా షర్మిల పని చేయనుందని... ఇది టీడీపీ పార్టీకి లాభిస్తుందని విశ్లేషిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా జగన్, కుమార్తెగా షర్మిల ఏపీలో చేసే రాజకీయాలు ఎలా ఉంటాయన్న ఆసక్తి ఇప్పుడు సర్వత్రా నెలకొంది. అన్న చెల్లెల్ల పోరాటం టీడీపీకి లాభిస్తుందని విశ్లేషిస్తున్నారు. ఈ ఎన్నికల్లో షర్మిల రాకతో కాంగ్రెస్ కు లాభిస్తుందా లేదా అన్నది పక్కన పెడితే వైఎస్సార్ కుమార్తెగా షర్మిల చేసే ప్రచారం ఎంతో కొంత వైఎస్ ఆర్సీపీకి నష్టం చేకూర్చుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా జగనన్న విడిచిన బాణం తిరిగి జగన్ మీదకే రావడం మాత్రం వైచిత్రమనే చెప్పాలి. ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్న పార్టీని,సీఎంగా ఉన్న వ్యక్తినే టార్గెట్ చేసి మాట్లాడాల్సి ఉంటుంది. ఈ తరుణంలో తన అన్నపై ఎలాంటి ఆరోపణలను షర్మిల సంధిస్తుంది. దానికి జగన్ కౌంటర్ ఎలా ఉంటుందన్న అంశంపైన చర్చ సాగుతోంది. రానున్న రోజుల్లో అన్న చెల్లెళ్ల పొలిటికల్ వార్ రాజకీయంగా ఉంటుందా..లేకా వ్యక్తిగత పోరుగా మారుతుందా వేచి చూడాల్సిందే. ఓవైపు జగన్...మరో వైపు చంద్రబాబు... మధ్యలో పవన్ కళ్యాణ్, ఇప్పుడు షర్మిల వీరి మధ్య ఎన్నికల రాజకీయం ఈ దఫా రంజుగా మారతాయని రాజకీయ పండితులు అభిప్రా యపడు తున్నారు.

# అనంత వైసీపీ నేతల్లో కలవరం




అనంతపురం, డిసెంబర్ 28,ప్రజాపాలన ప్రతినిధి : అనంతపురం అర్బన్ వైసీపీ టికెట్ పై రోజు రోజుకి పోటీ పెరుగుతోంది. ఇప్పటి వరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసిపి టికెట్ కు ఎవరూ పోటీలో లేరనుకున్నారు. కానీ ఒక్కరోజులో సీన్ మారిపోయింది. ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఆశావహులు తామే టికెట్ రేసులో ఉన్నామని చెప్పకనే చెప్పేశారు. దీంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వేంకటరామిరెడ్డికి కలవరం మొదలైంది. ఇంతకీ ఎవరు ఆ వ్యాఖ్యలు చేశారంటే..ఎన్నికలు మరో రెండు మూడు నెలల్లో జరగనున్న నేపథ్యంలో అనంతపురంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ టికెట్ల కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. కాని నిన్న మొన్నటి వరకు సైలెంట్ గా ఉన్న నేతలు హడావుడితో అనంతపురం జిల్లా కేంద్రంలో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి మళ్లీ టికెట్ ఇస్తారన్న ప్రచారం సాగింది. ఆయన పై ఎలాంటి వ్యతిరేకతలు లేవు. నిన్నటి వరకు సైలెంట్ గా కనిపించిన రెండు సామాజిక వర్గాలకు సంబంధించిన ఇద్దరు నేతలు తెరపైకి రావడం ఒక్కసారిగా రాజకీయాల్ని వేడెక్కించాయి. సీఎం జగన్ జన్మదిన వేడుకలను వారు వేదికగా చేసుకొని బల ప్రదర్శనకు దిగారు. వారిలో ఒకరు అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ మరొకరు ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్.ఈ ఇద్దరు నాయకులు ఒకప్పుడు తెలుగుదేశం నేతలు. తెలుగుదేశం పార్టీలో టికెట్ కోసం ప్రయత్నించి నిరాశపడి చేసేది లేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జిగా చాలా రోజులపాటు పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతపురం చోటు చేసుకున్న పరిణామాలతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున మహాలక్ష్మి శ్రీనివాస్ పోటీ చేశారు. అ ఎన్నికల్లో తన ప్రత్యర్థి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి గెలుపొందాడు. 2014 ఎన్నికలకు ఆయన పూర్తిస్థాయిలో సిద్ధమైన తరుణంలో అనూహ్యంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి టీడీపీ టికెట్ వచ్చింది. దీంతో మనస్థాపంతో మహాలక్ష్మి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 వరకు ఆయన పార్టీ కోసం ఎంతో చేశారు. కానీ 2019 ఎన్నికల్లో దాదాపు టికెట్ వచ్చిన పరిస్థితి కనిపించింది. కానీ చివరి క్షణంలో ఆ టికెట్ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి వచ్చింది. దీంతో నిరుత్సహపడకుండా కార్పొరేటర్ గా పోటీ చేసి మేయర్ రేసులో నిలిచారు. కానీ ఆ పదవి మరొకరికి పోయింది. దీంతో అసంతృప్తిగా ఉన్న మహాలక్ష్మి శ్రీనివాస్ కు అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) చైర్మన్ గా అవకాశం కల్పించారు. రెండేళ్ల తర్వాత కూడా ఆయనకు ఆ పదవిని కొనసాగించారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా నగరంలో కనివిని ఎరుగని రీతిలో ప్లెక్సీలు, హోర్డింగులతో హోరెత్తించారు. వందలాది మంది యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఒక భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేసి జిల్లాలో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం ఇదంతా చేస్తున్నది ఆయన టికెట్ కోనమేనని అంతా భావిస్తున్నారు.మరోవైపు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీం విషయంలో కూడా దాదాపు ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. కానీ టిడిపి లో ఉండలేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వచ్చారు. 2014, 19 ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంట్ టికెట్ కోసం ట్రై చేశారు. అయితే నదీమ్ సేవలను గుర్తించిన సీఎం జగన్ ఉర్దూ అకాడమీ చైర్మన్ గా అవకాశమిచ్చారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా నధీమ్ కూడా నగరంలో భారీ హోర్డింగులు ప్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఇద్దరు నేతలు టికెట్ రేసులో ఉన్న కారణంగానే ఇలా చేస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు మైనార్టీలవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ కోటాలో టికెట్ సాధించాలని నదీమ్ ప్రయత్నాలు చేస్తున్నారు. సుమారుగా 60 వేల ఓట్లకు పైగా మైనార్టీలవి ఉన్నాయి. గత కొన్ని రోజులుగా మైనారిటీలకు టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఉంది. అందుకే నదీం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు మహాలక్ష్మి శ్రీనివాస్ కూడా సామాజిక వర్గ ఈక్వేషన్స్ తోనే తెరపైకి వచ్చారు. మైనారిటీల తర్వాత అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో బలిజల ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. సుమారుగా 45 వేల ఓట్ల వరకు వీరివి ఉన్నాయి. నేపథ్యంలో ఈసారి కచ్చితంగా బలిజలకే టికెట్ ఇస్తారన్న ప్రచారం రెండు పార్టీల్లోనూ ఉంది. అందుకే మహాలక్ష్మి శ్రీనివాన్ చివరి నిమిషంలో తెరపైకి వచ్చారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను వేదికగా చేసుకొని టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇది ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వర్గీయులు కొంత ఆందోళన రేకెత్తిస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కూడా ఎక్కడా ఈ విధంగా ప్లెక్సీలు ఓటింగ్ లు జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయలేదు. కానీ టికెట్ రేసులో ఉన్న ఈ ఇద్దరు నేతలు చేస్తున్న ప్రయత్నాలు మాత్రం హాట్ టాపిక్ గా మారాయి.

# రాజకీయాలకు అన్నా రాంబాబు గుడ్ బై

ఒంగోలు, డిసెంబర్ 28,: గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తాను ఇక పోటీ చేయనని ప్రకటించారు. ప్రస్తుత రాజకీయాల్లో తాను ఇమడలేకపోతున్నానని చెప్పుకొచ్చారు. అనారోగ్య కారణాలతో తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడంలేదని అసలు రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అన్నా రాంబాబు నిర్ణయం సంచలనంగా మారింది. తనను వైసీపీలో రెడ్డి సామాజికవర్గం పూర్తిగా అన్యాయం చేసిందని టీడీపీలో చేరాలని అనుకుంటున్నానని ఆయన తన అనుచరులతో చెప్పినట్లుగా రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆయన రిటైర్మెంట్ నిర్ణయం ప్రకటించారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అలా అంటున్నారని ఇతర పార్టీల నేతలపై విమర్శలు చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులో అన్నా రాంబాబు విజయం సాధించారు. ఆయనకు 81 వేల మెజార్టీ వచ్చింది. 2009లో ప్రజారాజ్యం తరపున అన్నా రాంబాబు పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ తరపున పోటీ చేసిన ముత్తుముల అశోక్ రెడ్డి విజయం సాధించారు. టీడీపీలో ఉన్న అన్నా రాంబాబు తర్వాత వైసీపీలో చేరి ఆ పార్టీ టిక్కెట్ పై గత ఎన్నికల్లో పోటీ చేశారు. ఘన విజయం సాధించారు. కానీ జిల్లాలోని వైసీపీ నేతలతో ఆయనకు సరి పడలేదని తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలతో అర్థమవుతోంది. పార్టీలో ముఖ్య సామాజికవర్గం తనను లక్ష్యంగా చేసుకుందని.. ఆ సామాజికవర్గం నన్ను చాలా ఇబ్బందులు పెట్టిందని ఆయన ఆరోపిస్తున్నారు. జిల్లా పార్టీ నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం అయితే ఆయన మాగుంట శ్రీనివాసుల రెడ్డిపై ఆరోపణలు గుప్పించారు. 34 ఏళ్లుగా మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో మాగుంట కుటుంబాన్ని జిల్లా ప్రజలు ఆదరించవద్దని..మాగుంట ఓటమి కోసం జిల్లా అంతా పర్యటిస్తానని రాంబాబు చెప్పుకొచ్చారు. గిద్దలూరలో ఈ సారి అన్నా రాంబాబాబుకు టిక్కెట్ ఇవ్వడం లేదని ఇప్పటికే వైసీపీలో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆయనే రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని రంగంలోకి దించాలని సీఎం జగన్ భావిస్తున్నారు. బాలినేని కాకపోతే.. మాగుంట శ్రీనివాసులరెడ్డి లేదా ఆయన కుమారుడ్ని బరిలోకి దించాలనుకుంటున్నారు. అందుకే అన్నా రాంబాబుకు టిక్కెట్ నిరాకరించినట్లుగా తెలుస్తోంది.



# వినుకొండ నుంచి శివాజీ

గుంటూరు, డిసెంబర్ 28, :రో మూడు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్షన్లు రానున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదలు కాగా.. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల కసరత్తు మొదలు పెట్టారు. అంతే కాకుండా అభ్యర్థుల ఎంపికపై పార్టీల నేతలు ఫోకస్ పెంచారు. ఇలాంటి సమయంలో జనసేన, టీడీపీ నుంచి ఉమ్మడి అభ్యర్థిగా బిగ్ బాస్ కంటెస్టెంట్ పోటీ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతడు మరెవరో కాదు.. హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుని బిగ్ బాస్ సీజన్ 7 లో టాప్ 3 కంటెస్టెంట్‌గా నిలిచిన శివాజీ.గత ఎన్నికల్లో టీడీపీ తరఫున పనిచేసిన శివాజీ.. 2014 రిజల్ట్ తర్వాత కనిపించకుండా పోయాడు. హీరోగా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న శివాజీ.. పొలిటికల్ టర్న్ తీసుకోవడంతో చాలా నెగిటివిటీని మూటకట్టుకున్నాడు. ఇక బిగ్ బాస్ 7 లో ఎంట్రీ ఇచ్చి.. అందరి ఇంట్లో శివన్నగా నిలిచిపోయాడు. అయితే.. బిగ్ బాస్‌లోకి శివాజీ వెల్లడం వెనుక రాజకీయ వ్యూహం ఉందనే వార్తలు వినిపిస్తుండగా.. ఇప్పుడు అది నిజం అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. బిగ్ బాస్ ద్వారా ప్రజల్లో ఎంతో మంచి పేరు తెచ్చుకున్న శివాజీ.. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీలో పోటీకి సిద్ధం అవుతున్నాడట. ఈ క్రమంలోనే టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా.. నరసరావు పేట, వినుకొండ ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏదొక నియోజకవర్గం నుంచి పోటే చేసే అవకాశం ఉన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.





శశి, రోహిత్

## డబుల్ ఇంజన్

రోహిత్ - శశి రచన, దర్శకత్వంలో రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ 'డబుల్ ఇంజన్'. 'పరేషాన్' లాంటి న్యూ ఏజ్ చిత్రాన్ని అందించిన వాల్తెయిర్ ప్రొడక్షన్స్‌లో సిద్ధార్థ్ రాళ్లపల్లి ఈ చిత్రాన్ని నిర్మించారు. లేటెస్ట్‌గా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. దానీ, మౌళి, నర్సింగ్, గోపి.. ఈ నలుగురు స్నేహితులు డబ్బు సంపాదించడానికి 'డబుల్ ఇంజన్' కోసం చేసిన ప్రయత్నాలను చాలా థ్రిల్లింగ్ అడ్వంచరస్ జర్నీగా ప్రజెంట్ చేసిందీ ట్రైలర్. ముని, రోహిత్, రాజు, అజిత్, గాయత్రి గుప్తా, సాయి కిరణ్ యాదవ్, పవన్ కృష్ణ తమ సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. కథ, కథనానికి తగట్టుగా ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. టెక్నికల్‌గా ట్రైలర్ బ్రిలియంట్‌గా ఉంది. ట్రైలర్‌ని గ్రిప్పింగ్‌గా ప్రజెంట్ చేశారు. విజువల్స్‌లో రా నెస్ అద్భుతంగా చూపించారు. వివేక్ సాగర్ తన బీజీఎంతో కంటెంట్‌ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లారు. అమేజింగ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నెరేటీవ్‌ని మరింత లైఫ్లీగా చూపించింది. శశాంక్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో ఉంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. ఈ ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది అని చిత్ర యూనిట్ తెలిపింది. జనవరి 5న ఈ సినిమా విడుదల కానుంది.



రవితేజ, కావ్య థాపర్

## పక్కా మాస్ ఈగల్

రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం నుంచి రెండవ సింగిల్ 'గల్లంతే..' లిరికల్ వీడియోను మేకర్స్ లాంచ్ చేశారు. సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలో గ్రాండ్‌గా జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడుతూ, 'ఈగల్ డిఫరెంట్ మ్యాసీ ఫిలిం. ఎంటర్‌టైమెంట్ అద్భుతంగా ఉంటుంది. మీ అందరికీ తెగ నచ్చుతుంది. నాకు విపరీతంగా నచ్చింది. జనవరి 13న అందరూ థియేటర్స్‌కి వచ్చేయండి' అని అన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న అన్ని దక్షిణ భారతీయ భాషలతోపాటు హిందీలోనూ గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది.

## ఫ్రెష్ మ్యూజిక్‌తో బబుల్‌గమ్

రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబుల్‌గమ్'. మానస చౌదరి కథానాయిక. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈనెల 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల మీడియాతో ముచ్చటించారు. 'ఇప్పటివరకు నేను ఎక్కువగా థ్రిల్లర్స్ చేశాను. 'బబుల్‌గమ్' లాంటి న్యూ ఏజ్ లవ్ స్టొరీ చేయడాన్ని బాగా ఎంజాయ్ చేశాను. ఇందులో హీరో డీజే కాబట్టి దీని కోసం ఎలక్ట్రానిక్ మ్యూజిక్ మ్యూజిక్ ఇచ్చే ఛాన్స్ వచ్చింది. ట్యూన్ కంటే లిరిక్స్ ముఖ్యమని నమ్ముతాను. రవికాంత్ సింగర్ కూడా. ఇందులో ఈజీ పీజీ పాటని తనే రాశాడు.



శ్రీ చరణ్ పాకాల

ఒక్కమాటలో చెప్పాలంటే ఇందులో ఫ్రెష్ మ్యూజిక్ వింటారు. దర్శకుడు రవికాంత్ నా స్నేహితుడు. తన షార్ట్ ఫిలిమ్స్‌కి, 'క్షణం', 'కృష్ణ అండ్ లీలా' ఇప్పుడు ఈ సినిమాకి మ్యూజిక్ అందించాను. రోషన్ కనకాల డెడికేటెడ్, హంబుల్. మంచి నటుడు, డ్యాన్సర్ కూడా. సినిమా చూశాను. చాలా బాగా నచ్చింది. ఇప్పటివరకూ చూసిన మిగతా వారు కూడా చాలా ఇష్టపడ్డారు. మ్యూజిక్ పరంగా ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్, పాటలని చాలా బాగా ఎంజాయ్ చేశారు. సంగీతం విషయంలో నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారు. ప్రస్తుతం 'సత్యభామ, 'గూఢచారి 2' చిత్రాలకు సంగీతం అందిస్తున్నాను'.

## వెంకటేష్-చిరంజీవి సిద్ధం..స్టోరీ ఉందా?



మెగాస్టార్ చిరంజీవి- విక్టరీ వెంకటేష్ ఒకే ఫ్రేమ్ లో కనిపించడానికి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చేసారా? స్టోరీ రెడీగా ఉంటే మల్టీస్టారర్ షురూ చేసేస్తారా? అంటే అవుననే తెలుస్తోంది. నిన్నటి రోజును జరిగిన 'వెంకీ 75 కలియుగ పాండవులు-సైంధవ్' ఈవెంట్ లో స్టార్ హీరోలిద్దరు దీనిపై క్లారిటీ ఇచ్చేసారు. ఈ కార్యక్రమానికి చిరంజీవి అతిధిగా విచ్చేసిన సంగతి తెలిసిందే. సుదీర్ఘంగా మాట్లాడిన అనంతరం వెంకటేష్ చివర్లో చిరంజీవితో త్వరలోనే సినిమా చేస్తాను' అనేసారు. మహేష్ ఫ్యాన్స్ ఆశలు అడియాశలు అటుపై మెగాస్టార్ మాట్లాడిన సందర్భంలోనూ తప్పకుండా సినిమా చేస్తామన్నారు. 'ఇద్దరం కలిసి సినిమా చేయాలన్నది తన కొరికగా వెంకటేష్ బయట పెట్టడంతో నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. ఇది నా కొరిక కూడా. మంచి కథ కుదిరితే నా సోదరుడు వెంకీతో సినిమా చేయడం అత్యంత ఆనందకర విషయం అవు తుంది. మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా చాలా బాగుంటుంది. తన కెరీర్ నే కాకుండా వ్యక్తిగత జీవితాన్ని కూడా ఎంతో అందంగా నిర్మించుకున్నాడు. దీంతో ఇద్దరు స్టార్ హీరోల నుంచి అభిమానులకు ఓ క్లారిటీ వచ్చేసింది.



ఇంద్రసేన, ప్రజ్ఞ నయన్

## కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్

రవి చావలి దర్శకత్వంలో ఎస్.రమేష్ కుమార్ నిర్మించిన చిత్రం 'బద్మాష్ గాళ్ళకి బంపర్ ఆఫర్'. 'శాసనసభ' చిత్రంతో హీరోగా మంచి గుర్తింపు పొందిన ఇంద్రసేన, 'మ్యాడ్' చిత్రంలో నటించిన సంతోష్ హీరోలుగా ప్రజ్ఞ నయన్, నవీన రెడ్డి హీరోయిన్లుగా నటించారు. డబ్బు కోసం రియల్ ఎస్టేట్ దందా చేసే ఒక వ్యక్తి దగ్గర పని చేసే ఇద్దరు కుర్రాళ్ళు అతన్నే ఎందుకు కిడ్నాప్ చేశారు. ఆ కిడ్నాప్‌లో వారికి తెలిసిన రహస్యాలు ఏమిటి? చివరకు వాళ్ళు అనుకున్న డబ్బు సంపాదించారా లేదా అనే పాయింట్‌ని పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మలయాళ నటి మెర్లిన్ ఫిలిప్, తమిళ నటుడు తారక్, శుభలేఖ సుధాకర్ తదితరులు ప్రత్యేక పాత్రల్లో నటించిన ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగుళూర్, టెక్సాస్, అండమాన్‌లో ఈ నెల 29న రిలీజ్ అవుతుంది అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం : భోలే షవాలి, కెమెరా: విజయ్ సి కుమార్, ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్, మాటలు : ఘటికా చలం, ఫైట్స్ : కృష్ణంరాజు, డాన్స్ : హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : శేఖర్ అలవలపాటి, లైన్ ప్రొడ్యూసర్ : తోట శ్రీకాంత్.



మహేష్ బాబు

## పండగలాంటి సినిమా

సంక్రాంతి పండగకి ఎన్ని ప్రత్యేకతలు ఉన్నాయో తమ 'గుంటూరు కారం' చిత్రానికి కూడా అన్ని ప్రత్యేకతలు ఉన్నాయని అంటోంది చిత్ర బృందం. మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబోలో రూపొందుతున్న ఈ సినిమా తుది దశ చిత్రీకరణలో ఉంది. ప్రస్తుతం ఈ సినిమా కోసం ఓ మాస్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. హారిక అండ్ హాసిని పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టే సినిమా ఉంటుందని, జనవరి 12న థియేటర్లలో హిట్ సందడి చూస్తారని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేశారు.

## నా కథలో నువ్వున్నావా..?



సత్యం రాజేష్, మేఘా చౌదరి

సత్యం రాజేష్ హీరోగా నటిస్తున్న నూతన చిత్రం 'టెనెంట్'. మేఘా చౌదరి కథానాయిక. వై.యుగంధర్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మించారు. తాజాగా ఈచిత్రం నుంచి సాహిత్య సాగర్ లిరిక్స్‌తో పాటు ట్యూన్ అందించిన మెలోడీ సాంగ్ 'నా కథలో నువ్వున్నావా?నీ కథనే నేను అయ్యానా?' అనే లిరికల్ వీడియో పాట విడుదలైంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'భార్యాభర్తల అనురాగాన్ని, ఆప్యాయతను తెలియజేసే పాట ఇది. ఈ బ్యూటీఫుల్ మెలోడి సాంగ్ అందరికి నచ్చుతుంది. జీవితం ఆడే వైకుంఠపాళిలో ఎంచుకున్న పాచికల్లాంటి ఆరు ముఖ్యపాత్రలకి మధ్య జరిగే కథే ఈ చిత్రం. ప్రస్తుత అర్బన్‌లైఫ్ స్టయిల్‌ని ప్రతిబింబిస్తూ మహిళలు ఎంత అప్రమత్తంగా ఉండాలో చెబుతూ, వాళ్లని అలర్ట్ చేసే విధంగా ఈ సినిమా ఉంటుంది' అని తెలిపారు.

## నట రాజకీయ నేతలకు విజయకాంత్ పోరాటం ఓ పాఠం



రాజకీయాలంటే ఒడిదొడుకులు ఎదుర్కొని నిలవాలి.. అవమానాలను భరించాలి.. విమర్శలను తట్టుకోవాలి.. ఎదురు దాడులను నేర్చుకోవాలి.. అవసరమైతే తగ్గాలి.. కావాలంటే తెగించాలి.. మొత్తానికి ఒక పార్టీని స్థాపించి నడపాలంటే నానా ఇబ్బందులూ పడాలి. పూర్తిస్థాయి రాజకీయాల్లో ఉంటూ, రాజకీయ కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఇవి కాస్త తేలికే. కానీ, నటులుగా అత్యంత ప్రేమాభిమానాలు, స్టార్ హోదా పొంది రాజకీయాల్లోకి వచ్చినవారికి మాత్రం ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనడం అంత తేలిక కాదు. మహేష్ ఫ్యాన్స్ ఆశలు అడియాశలు ఒక్కడే గెలిచినా.. నిలిచాడు తమిళ రాజకీయాలు సినిమాలతో విడదీయరానంతగా మిళితమై ఉంటాయి. సినీ రంగానికి చెందిన ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత తమిళనాడు సీఎంలు అయ్యారంటేనే అక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కమల్ హాసన్ వంటి సుప్రసిద్ధ హీరో రాజకీయ పార్టీని స్థాపించారు. మరో సుప్రసిద్ధ హీరో రజనీకాంత్ రాజకీయాల్లోకి ప్రవేశాన్ని చివరి నిమిషంలో వాయిదా వేసుకున్నారు. ప్రస్తుతం అత్యంత ప్రేక్షకాదరణ ఉన్న తమిళ హీరోలు కొందరు రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారమూ జరుగుతోంది. ఇక గురువారం తెల్లవారుజామున చనిపోయిన హీరో విజయకాంత్ ను తమిళ ప్రజల నల్ల ఎంజీఆర్ అంటూ ప్రేమగా పిలుచుకుంటారు. అలాంటి విజయకాంత్ సొంతంగా పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి వచ్చారు. 2005లో తమిళనాడు రాజకీయ అస్థిరత కనిపించింది. ఆ ఏడాది సెప్టెంబరు 14న డీఎండీకే (దేశీయ ద్రవిడ మర్పొక్కు కళగం) పేరిట పార్టీని నెలకొల్పారు. ఆ ఎన్నికల్లో తమిళనాడులోని అన్ని (234) అసెంబ్లీ సీట్లకూ పోటీ చేసినా విజయకాంత్ ఒక్కరే నెగ్గారు. ఓవైపు కరుణానిధి, మరోవైపు జయలలిత వంటి దిగ్గజాలను ఎదుర్కొంటూనే పార్టీని కొనసాగించారు. అంతే తప్ప పరిస్థితులు అనుకూలంగా లేవని మూసివేయడమో, విలీనం చేయడమో చేయలేదు. 2011 నాటికి డీఎండీకే విస్మరించలేని పార్టీ స్థాయికి చేరింది. జయలలిత పార్టీ అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుని 29 సీట్లలో నెగ్గింది. దీంతో శాసన సభలో రెండో పెద్ద పార్టీగా అవతరించింది. కరుణానిధి సారథ్యంలోని డీఎంకేకు 23 సీట్లే వచ్చాయి. దీంతో ప్రధాన ప్రతిపక్ష నేతగా విజయకాంత్ వ్యవహరించారు. 2016 ఎన్నికల నాటికి విజయకాంత్ అనారోగ్యం పాలయ్యారు. అయినప్పటికీ పోటీ చేశారు. కానీ, పరాజయం చెందారు. 105 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేయగా ఎవరూ గెలవలేదు. రాజకీయంగా పెద్దగా ఫాయిదా లేకున్నప్పటికీ విజయకాంత్ తన పార్టీని మాత్రం కొనసాగించడమే ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం. అధికారం అందనప్పటికీ నిరాశ చెందలేదు. సినిమా తళుకుబెళుకుల్లో పెరిగిన వారికి ఇలాంటి పరిస్థితి చాలా ఇబ్బందికరమే. అయినా విజయకాంత్ రాజకీయ పట్టుదలను వీడలేదు. 2006లో సొంతంగా, 2011లో అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుని, 2016లో పీపుల్స్ వెల్ఫేర్ అలయన్స్ తో కలిసి పోటీ చేసి ఉనికిని కాపాడుకున్నారు. అంతేకాదు.. ఆ నెల 14వ తేదీ వరకు డీఎండీకే అధ్యక్ష బాధ్యతల్లో కొనసాగారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పార్టీని కొనసాగించారు. అందుకనే.. విజయకాత్ రాజకీయ ప్రస్థానం నట నాయకులకు ఓ పాఠం.

## 500 కోట్ల క్లబ్ లోకి "సలార్"

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ సలార్. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం ఇప్పటి వరకూ వరల్డ్ వైడ్ గా 500 కోట్ల రూపాయలకి పైగా గ్రాస్ వసూలు చేయడం జరిగింది. దీంతో ప్రభాస్ మరో చిత్రం 500 కోట్ల క్లబ్ లో చేరడం జరిగింది. ఈ చిత్రం కి రేపటి నుండి టికెట్ ధరలు తక్కువగా ఉండటం తో సినిమా వసూళ్ళు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ లో శృతి హాసన్ హీరోయిన్ గా నటించగా, పృథ్వీ రాజ్, జగపతి బాబు, శ్రియా రెడ్డి, ఈశ్వరి రావు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.